ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ మంగళవారం, 24 డిసెంబర్ 2024 సంపుటి: 17 సంచిక: 218 పేజీలు: 12 వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:29 AM , సూర్యాస్తమయం : 05:54 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

నో డిటెన్షన్ విధానం ఎత్తివేత

కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,డిసెంబర్23(ప్రజాజ్యోతి): నో డిటెన్షన్ విధాన్నాన్ని ఎత్తివేస్తూ..పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసింది. దీంతో

మిగతా1 2లో..

భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

వందే భారత్ రైలు త్వరలో స్లీపర్ కోచ్‌లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి): భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్ చెప్పింది. లోడెడ్ సిమ్యులేషన్ ట్రయల్స్ కోసం కోచ్‌లను ఐసీఎఫ్ చెన్నైకి పంపినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ట్రయల్ తర్వాత రైళ్లు వివిధ నగరాల మధ్య రాకపోకలు

మిగతా 2లో..

ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

దేశ చరిత్రలో ఇదో అతిపెద్ద రికార్డు

దేశాభివృద్ధిలో యువతే కీలక పాత్ర

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు

యువతను అభినందించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,డిసెంబర్23(ప్రజాజ్యోతి): తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ పక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. భారతదేశ యువతతో మాట్లాడేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకుసాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్‌ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్

మిగతా 2లో..

పారదర్శకంగా ఉద్యోగనియామకాలు

రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్23 (ప్రజాజ్యోతి): అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మిగతా 2లో..

పీవీకి ప్రముఖుల నివాళి

తెలుగు వాడైనందుకు గర్వకారణమని వెల్లడి

పివికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

పీవీ తెలుగువాడు కావడం అదృష్టం

వర్ధంతి సందర్భంగా భట్టి నివాళి

పీవీ తెలంగాణలో పుట్టడం గర్వకారణం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆర్థిక రంగాలను బలోపేతంచేసిన మహోన్నతుడు పీవీ

మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎస్ వేణుగోపాలాచారి, పివి కుటుంబ సభ్యులు వాణి తదితరులు పివి ఘాట్ వద్ద పుష్పాంజలి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ పివి తెలుగు వాడైనందుకు గర్వకారణమని అన్నారు. ఆయన సంస్కరణలు దేశానికి మార్గం చూపాయని అన్నారు. దేశాన్ని క్లిష్ట సమయంలో ఆదుకున్నారని అన్నారు. పివి తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పీవీ నరసింహారావు అనేక నిధులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇక, పీపీ భూ సంస్కరణల గురించి ప్రత్యేకంగా

మిగతా 12లో..

బెనిఫిట్ షోలు, రేట్లు పెంచవద్దని మేం డిమాండ్ చేస్తున్నాం

టిక్కెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు..

సిఎం రేవంత్ నిర్ణయాన్ని స్వాగించిన ఎగ్జిబిటర్స్

సింగిల్ స్క్రీన్ బతకాలంటే ఇది మంచి నిర్ణయం

అత్యవసర సమావేశంలో పలు అంశాలపై చర్చ

సిఎం రేవంత్‌తో భేటీకానున్న సినీ ప్రముఖులు

తాజా పరిణామాల నేపథ్యంలో పలుఅంశాలపై చర్చ

దిల్‌రాజు అమెరికా నుంచి వచ్చాక భేటీ ఖరారు

నిర్మాత నాగవంశీ వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): ఒక్కో సినిమాకు ఒక్కోరకంగా టికెట్ ధరలు పెంచడం వల్ల సగటు ప్రేక్షకుడు ఇబ్బంది పడుతున్నాడని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. పెంచిన టికెట్ రేట్ల భారం మొత్తం ప్రేక్షకుడి మీదే పడుతోంది. ఏడాదిలో 80శాతం మిడిల్ బడ్జెట్ సినిమాలు వస్తున్నాయి. పెద్ద బడ్జెట్ సినిమాలకు టికెట్ రేట్లు పెంచడం వల్ల ప్రేక్షకుడు ఆ నెలలో ఆ సినిమా చూసి మరో దానికి వెళ్లడం లేదు. దీంతో చిన్న, మిడ్ రేంజ్ సినిమాలు దెబ్బ తింటున్నాయని అభిప్రాయపడ్డారు. బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చేది లేదని తెలంగాణ సర్కారు నిర్ణయం తీసుకున్న

మిగతా 2లో..

బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలకు ప్రాధాన్యం

క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకేఒక సీఎం కేసీఆర్

ప్రతీ క్రిస్మస్ వేడుకల్లో గిఫ్ట్‌లు ఇచ్చారు

బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలకు ప్రాధాన్యం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

మెదక్,డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి): క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రతి క్రిస్మస్‌కు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారని చెప్పారు. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసన్నారు. మెదక్ చర్చి వందేండ్ల వేడుకల్లో హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మెదక్ చర్చి వందేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వందేండ్లుగా ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా మెదక్ చర్చి వర్ధిల్లుతున్నదని చెప్పారు. కల్లోల జగతికి శాంతి సందేశం అందించిన కరుణామయుడి గొప్ప ప్రార్థనా మందిరంగా ప్రఖ్యాతి గాంచిందన్నారు.

మిగతా 12లో..

పట్నం నరేందర్‌రెడ్డికి ఊరట

బొంరాస్‌పేట కేసులో ముందస్తు బెయిల్ షరతులతో బెయిల్ ఇచ్చిన హైకోర్టు

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. బోంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో ఆయనకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని, రూ.25 వేల సొంత పూచికత్తు సమర్పించాలని

మిగతా 12లో..

రేవతి కుటుంబానికి మైత్రీ మూవీ మేకర్స్ బాసట

50 లక్షల చెక్కు అందచేత

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజాజ్యోతి):సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబానికి 'పుష్ప' చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఆర్థికసాయం అందించింది. మైత్రీ మూవీస్ సంస్థ నిర్మాత నవీన్ సోమవారం రూ.50లక్షల చెక్కును మృతురాలి కుటుంబానికి అందించారు. తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న

మిగతా 12లో..

ప్రశాంతంతగా న్యూ ఇయర్ వేడుకలు

హద్దుమీరితే కఠిన చర్యలు తప్పవు

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు కీలక సూచనలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన, న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ వేడుకలు నిర్వహించాలని, ఉల్లంఘనలకు దిగితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ఏడాది రాచకొండ పోలీస్ శాఖ 253 డ్రగ్స్ కేసులు నమోదు చేసిందని, 521 నిందితులను అరెస్ట్

మిగతా 2లో..

సంపాదకీయం

ప్రమాదంలో వివాహ వ్యవస్థ !

మానవ సంబంధాలు, కటుంబ, వివాహ వ్యవస్థలపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తరచూ తమ తీర్పులలో కీలక వ్యాఖ్యలు చేస్తుంటుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ జంటకు విడాకులు ఇచ్చే సమయంలో పెళ్లి బంధం గురించి సుప్రీంకోర్టు చాలా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల మధ్య వివాహ బంధం అనేది ఒకరిపై ఒకరికి పరస్పరం ఉండే విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆ జంట మధ్య నమ్మకం, సహచర్యం, వారిద్దరి మధ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుందని తెలిపింది. తన భర్త నుంచి తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ ఇచ్చిన విడాకుల తీర్పును ఆ భార్య సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసింది. ఆ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అంటే కలిసి ఉండాలని ఇద్దరిలో ఏ ఒక్కరికీ లేకపోయినా ఆ బంధం నిలబడదని సుప్రీంకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇక, విడాకుల తర్వాత భర్త నుంచి భార్య పొందే భరణానికి సంబంధించిన నిబంధనలు భార్య సంక్షేమానికి ఉద్దేశించినవే తప్ప భర్తను భయపెట్టేందుకో, శిక్షించేందుకో లేక దోపిడీ చేసేందుకో ఉద్దేశించినవి కావంటూ సుప్రీం కోర్టు మరొక కేసులో చేసిన వ్యాఖ్యలు ఎన్నదగినవి. భార్యా బాధితులకు ఊరటనిచ్చేవి కూడా. తన భర్త సంపదకు తగినట్లుగా తనకు భరణం ఇప్పించాలంటూ కేసు వేసిన ఓ గృహిణిని సర్వోన్నత న్యాయస్థానం మందలిస్తూ, ఒకవేళ విడాకులు తీసుకున్నాక భర్త ఆర్థిక పరిస్థితి దిగజారితే బాధ్యత తీసుకుంటారా? అని ప్రశ్నించడం సహేతుకమే. భర్త, అత్తింటివారినుంచి డబ్బు వసూలు చేయాలన్న లక్ష్యంతోనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలతో కేసులు పెడుతున్నారని కూడా ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం గమనార్హం. మనోవర్తి అనేది రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కే కాదు, మానవ హక్కుల్లో అది ఒక భాగమని గతంలోనూ సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక వివాహ చట్టం, హిందూ వివాహ చట్టం, నేర న్యాయస్మృతి వంటివి మనోవర్తికి సంబంధించిన అంశాలను వివరిస్తున్నాయి. ఈ చట్టాలలోని లొసుగులను ఆధారం చేసుకుని భర్తనుంచి ఎక్కువ డబ్బు గుంజాలనుకునే మహిళలకు తాజా తీర్పు చెంపపెట్టులాంటిదే. గృహహింస నిరోధక చట్టమూ ఇలాంటి ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తమను రాచిరంపాన పెట్టే భర్తలనుంచి, అత్తమామలనుంచి గృహిణులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో 2005లో అమలులోకి వచ్చిన ఈ చట్టం కొందరు మహిళలకు పెట్టనికోటలా మారింది. అత్తమామల్ని, భర్తనూ వేధించేందుకు ఈ చట్టం కొందరికి ఆయుధంగా మారుతోందని పలు సందర్భాల్లో న్యాయస్థానాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వివాహిత స్త్రీలకు గృహహింస నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన సెక్షన్ 498ఎ దుర్వినియోగమవుతోందంటూ గతంలో కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది. భర్తతో విభేదించిన మహిళలు అతని తరపు బంధువులందరినీ నిందితులుగా చూపుతున్నారంటూ బాంబే హైకోర్టు ఒక సందర్భంలో అసహనం వ్యక్తం చేసింది. మరో కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు చెబుతూ పెళ్లికి సంబంధించిన ప్రతి కేసునూ వరకట్న వేధింపుల ఆరోపణలతో పెద్దదిగా చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పేర్కొంది. అంతెందుకు, బెంగళూరుకు చెందిన ఓ టెకీ ఆత్మహత్య ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చనిపోయేముందు 80 నిమిషాల సేపు ఆయన చిత్రీకరించిన వీడియోలోనూ, 40 పేజీల సుదీర్ఘ లేఖలోనూ తన భార్య పెడుతున్న చిత్రహింసల గురించి వివరించిన తీరు మానవతావాదుల హృదయాలను ద్రవీభవింపజేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు వరకట్నం వేధింపుల చట్టాలు దుర్వినియోగం అవుతు న్నాయనీ, ఇలాంటి కేసుల విచారణలో జాగ్రత్తగా వ్యవహరించాలని న్యాయస్థానాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సందర్భంలో విడాకుల తర్వాత భార్యకు ఎంత భరణం ఇవ్వాలో లెక్కించేందుకు ఎనిమిది అంశాలతో మార్గదర్శక సూత్రాలను కూడా జారీ చేసింది. ఒకప్పుడు ఉద్యోగం పురుష లక్షణం అనేవారు. ఇప్పుడు ఆ నానుడికి కాలం చెల్లింది. గతంలో వంటింటి కుందేళ్లుగా ఉన్న మహిళలు ఇప్పుడు పురుషులతో సమానంగా విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటు న్నారు. పురుషాధిక్య ప్రపంచపు కోటలను బద్దలు కొట్టి అన్ని రంగాలలోనూ దూసుకుపోతున్నారు. మంచిదే, అయితే, కాపురాన్ని ముందుకు నడిపించేవి దంపతులు మధ్య ప్రేమాభిమానాలు, ఆప్యాయతానురాగాలే తప్ప, ఒకరిపై ఒకరు చూపే ఆధిపత్య ధోరణులు ఎంతమాత్రం కాదు. పవిత్రమైన హిందూ వివాహ వ్యవస్థ ఇటీవల పలుమార్లు కాలపరీక్షకు లోనవుతోంది. వివాహంపైనా, జీవితంపైనా సరైన అవగాహన లేని దంపతులు చిన్నాచితకా వివాదాలను కూడా భూతద్దంలోంచి చూస్తూ విడాకుల కోసం కోర్టుకు ఎక్కుతున్నారు. ఒకప్పుడు కాపురాల్లో కలతలు రేగితే పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పేవారు. ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చింది. పిల్లలు విడాకులు తీసుకోవాలనుకుంటే సర్దిచెప్పడం అలా ఉంచి, పెద్దలే దగ్గరుండి విడాకులు ఇప్పించే పరిస్థితులు దాపురించాయి. మరోవైపు, వివాహ వ్యవస్థ ఒడిదుడుకులకు లోనవుతున్న విషయాన్ని గమనిస్తున్న యువతీయువకులు పెళ్లిని కాదని, సహజీవనం వైపు మొగ్గుచూపుతున్నారు. దీని వల్ల భారతీయ వివాహ వ్యవస్థ ఉనికే ప్రమాదంలో పడుతోంది. గృహి హింస, మనోవర్తి చట్టాలు దుర్వినియోగం అవుతున్నంత మాత్రాన వాటిని రద్దు చేయాలనే వాదనలు ఎంతమాత్రం సహేతుకం కాదు. ఇప్పటికీ సమాజంలో మహిళలపట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. గృహహింసకు లోనవుతూనే ఉన్నారు. కాబట్టి, వారికి రక్షణగా రూపొందిన చట్టాలలోని లొసుగులను పరిహరించే ప్రయత్నం జరగాలి. వాటిని ఆసరా చేసుకుని భర్తలను, అత్తమామలను వేధించాలనుకునే మహిళల భరతం పట్టేలా చట్టాలను పటిష్టంగా రూపొందించాలి. లేనిపక్షంలో పవిత్రమైన వివాహ వ్యవస్థ నాశనమయ్యే ప్రమాదం ఉంది.

భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

మొదటిపేజీ తరువాయి..

సాగిస్తాయన్నారు. భారతదేశపు తొలి స్లీపర్ వందే భారత్ రైలు త్వరలో ట్రయల్ రన్ మొదలవనున్నది. అయితే, ట్రయల్ రన్ పూర్తయ్యేందుకు దాదాపు రెండునెలల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం తొలి రైలు ఏ మార్గంలో నడుస్తుందనే చర్చ సాగుతున్నది. దేశంలోని వివిధ రైల్వే జోన్ల నుంచి రైల్వేబోర్డుకు భారీగానే ప్రతిపాదనలు వచ్చినట్లు రైల్వేవర్గాలు పేర్కొన్నాయి. ప్రధానంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబయి నుంచి ప్రారంభించేందుకు ఎక్కువగా అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం వందే భారత్ స్లీపర్ రైలు చార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని రైల్వేశాఖ మంత్రి ఇప్పటికే స్పష్టం చేశారు.

పారదర్శకంగా ఉద్యోగనియామకాలు

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నా. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది.. ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు? ఖాళీలను వెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. కరోనాతో ఎన్నో దేశాలు ఆర్థికంగా అతలాకుతలం అయ్యాయని, మన దేశంలో తయారు అవుతున్న మొబైల్ ఫోన్‌లను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి అవుతున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మన దేశంలో 5జి సేవలు అందుతున్నాయి? చాలా దేశాల్లో 5జి లేదని ఆయన అన్నారు. అతి తక్కువ ఛార్జ్ తో నెట్ సేవలు అందిస్తున్న దేశం మన దేశం అని, దేశం లో జఖఎ/డిజిటల్ ట్రాన్సాక్షన్స్ పెరిగాయన్నారు. డిఫెన్స్ పరికరాలు ఎగుమతి చేస్తున్నామన్నారు. మన దేశ యువత అతి తొందరలోనే ప్రపంచాన్ని శాసిస్తుందన్నారు కిషన్ రెడ్డి. మన తల్లి దండ్రులను, మన గ్రామాన్ని, మన మాతృ దేశాన్ని, మన గురువులను ఎప్పటికీ మరవకూడదన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందరికీ చేరాలన్నదే తమ ఆకాంక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హకీంపేట్‌లోని నిసా కేంద్రంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 340 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 8.50 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. కేంద్ర ఉద్యోగాల్లో అన్ని శాఖల ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి..

వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో స్వయంప్రతిపత్తిని సాధించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాల యువతకు అనుకూలంగా ఉండేందుకు 13 భారతీయ భాషల్లో రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. పారదర్శకమైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయితీలతో దేశ సేవలో నిమగ్నమై ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడించారు. అంతరిక్ష రంగంలో భారత్ తన విధానాలను మార్చుకుంది. భారతదేశం తన రక్షణ రంగంలో తయారీని ప్రోత్సహించింది. దీనిలో యువత ఎక్కువగా లాభపడింది. నేడు భారతదేశ యువత కొత్త విశ్వాసంతో నిండి ఉంది. ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం రెపరెపలాడుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అవతరించామని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా ఉంది. ఈ క్రమంలో ఒక యువకుడు తన సొంత స్టార్టప్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు పూర్తి పర్యావరణ వ్యవస్థను పొందుతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలోని వేలాది మంది యువత జీవితాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ఈ రోజు ఇచ్చిన 71,000 ఉద్యోగాల్లో 29 శాతానికి పైగా ఓబీసీలు, 15.8 శాతం షెడ్యూల్ కులాలు, 9.6శాతం షెడ్యూల్ తెగలు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే ఎన్డీఏ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనకబడిన తరగతుల రిక్రూట్‌మెంట్ 27శాతం పెరిగిందని చెప్పారు.

బెనిఫిట్ షోలు, రేట్లు పెంచవద్దని మేం డిమాండ్ చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో సోమవారం ఎగ్జిబిటర్స్ సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ ఎగ్జిబిటర్లు కూడా స్వాగతించారు. ఏపీ ప్రభుత్వం కూడా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. సందర్భంగా పలు అంశాలపై చర్చ జరిగింది. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అనే అంశాలను పంచుకున్నారు. 'కొత్త సినిమా విడుదలైన రెండు, మూడు రోజులు అభిమానులు, కాలేజ్ స్టూడెంట్స్, యువత, మాస్ ఎక్కువగా చూస్తారు. టికెట్ ధరలు పెంచి, వారి నుంచి అత్యధిక వసూళ్లు చేయడం బాధాకరంగా ఉంది. అన్ని సినిమాలకు నిర్ణీత మొత్తంలోనే టికెట్ ధరలు ఉండేలా చూడాలని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్‌రాజును కోరాం. ఈ క్రమంలో సీఎం రేవంత్, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి

నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రీమియర్ షోల పేరిట రూ.1200 టికెట్ ధర పెడితే, అదే ధర ఉంటుందని చాలా మంది అనుకుంటున్నారు. ఇటీవల విడుదలైన 'పుష్ప' విషయంలోనూ అనేక రకాలుగా ధరలు నిర్ణయించారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని కొంతమంది ఆంధ్రా ఎగ్జిబిటర్లు, నిర్మాతలు స్వాగతించారు. ఇది సింగిల్ స్క్రీన్ థియేటర్‌లకు మరో నాలుగేళ్ల పాటు ప్రాణం పోసినట్లు అయింది. ఎక్కువ మంది ప్రేక్షకులు సినిమా చూసి డబ్బులు రావాలనుకోవాలని కానీ, తక్కువ ప్రేక్షకులతో ఎక్కువ డబ్బులు వసూలు చేయలన్న నిర్మాతల నిర్ణయం సరైనది కాదని అన్నారు. 'బెనిఫిట్ షోలు, రేట్లు పెంచవద్దని మేం డిమాండ్ చేస్తున్నాం. సినిమా నిర్మాణ ఖర్చు ఎక్కువ అయిందని రేట్లు పెంచుతున్నట్లు నిర్మాతలు చెబుతున్నారు. కానీ, థియేటర్‌లో ఆక్యుపెన్సీ తగ్గుతోంది. ఏపీ ప్రభుత్వానికి కూడా వినతి పత్రం ఇచ్చాం. బెనిఫిట్ షోలకు అధిక రేట్లు వద్దని కోరాం. తెలంగాణ నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకొస్తామని అన్నారు. 'టికెట్ ధరల పెంపు, ప్రస్తుతం తారస్థాయికి చేరింది. రూ.1000 టికెట్ ధర అని చెప్పడంతో ప్రేక్షకుడు ముందుగానే సినిమాకు వెళ్లే యోచన చేయడం లేదు. రేటు తక్కువ ఉంటే, ప్రేక్షకులు బాగా వస్తారు. అమెరికా, చైనాలతో పోలిస్తే, భారత్‌లో సినిమా స్క్రీన్‌లు తగ్గిపోతున్నాయి. అమెరికాలో ముగ్గురు కలిసి సినిమా చూడాలంటే సుమారు 50 డాలర్లు ఖర్చవుతుందనుకుందాం. వారి సగటు వేతనం 5వేల డాలర్లు అనుకుంటే, అందులో ఒకశాతం మాత్రమే. కానీ, ఇక్కడ పరిస్థితి వేరుగా ఉంది. ఒక మధ్య తరగతి వ్యక్తి సగటు జీతం రూ.25వేలు అనుకుందాం. సినిమా చూడటానికి నలుగురున్న కుటుంబం వెళ్తే, రూ.1000 నుంచి రూ.1500 అవుతోంది. అంటే, జీతంలో ఐదారుశాతం సినిమా చూసినందుకు అయిపోతోంది. ఇక డబ్బులు ఉండటం లేదు. దీంతో చిన్న సినిమాలు చూడటానికి వాళ్లు థియేటర్‌కు రావటం లేదు. 'నిర్మాతలను మేం కోరేది ఒక్కటే.. ప్రేక్షకులు రెండు రకాలు.. డబ్బులున్న వాళ్లు మల్టీప్లెక్స్‌లో చూస్తారు. అక్కడి సౌకర్యాలకు అనుగుణంగా ధరలు పెంచుకోండి. మధ్యతరగతి వాళ్లు సింగిల్ స్క్రీన్‌లకు వస్తారు. ఇక్కడ టికెట్ ధర రూ.500 పెడితే ఎవరూ రావటం లేదు. పెంచిన టికెట్ ధరకు సరిపడా సౌకర్యాలు మా దగ్గర లేవు. దీంతో ప్రేక్షకులు తిట్టుకుంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సింగిల్ స్క్రీన్ థియేటర్ల వాళ్లు సంతోషపడే నిర్ణయం తీసుకున్నారు' అని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసే ఆలోచనలో తెలుగు సినీ ప్రముఖులు ఉన్నట్లు నిర్మాత నాగవంశీ తెలిపారు. రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' మూవీ ప్రచారంలో భాగంగా అమెరికాలో ఉన్న నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక సీఎంను కలుస్తామని చెప్పారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలపై చర్చిస్తామని నాగవంశీ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డాకు మహారాజ్' సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగవంశీ ఈ మూవీని నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈక్రమంలో సోమవారం చిత్ర దర్శకుడు బాబీ, నిర్మాత నాగవంశీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సీఎంను కలిసే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత ఈ మూవీ విషయంలో ఏమైనా జాగ్రత్తలు తీసుకుంటున్నారా? అని అడగ్గా.. 'ఆ నిమిషంలో జరిగే దాన్ని ఎవరూ ఆపలేరు. ఈసారి నుంచి ఇంకాస్త జాగ్రత్తలు తీసుకుంటాం. ఒక సినిమా ఎన్నో థియేటర్‌లలో రిలీజ్ అవుతుంది. ప్రతిచోటా మేం ఫాలోఅప్ చేయలేం కదా.. ఒక వేళ అలా ఫాలోఅప్ చేస్తామని చెప్పినా అది నమ్మశక్యంగా ఉంటుందా? మా పరిధిలో ఉన్నంతవరకూ తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. ఇటీవల జరిగిన ఘటనలు మరోసారి జరగకుండా చూసుకోవడానికి ప్రయత్నిస్తాం' అని సమాధానమిచ్చారు. అలాగే, ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు షిఫ్ట్ అవుతుందని టాక్ వినిపిస్తోంది కదా? దానిపై మీ సమాధానం ఏంటి అని అడగ్గా, 'నేను చాలా డబ్బులు పెట్టి హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నా. మరో ప్రాంతానికి ఎందుకు వెళ్తాను. ఇండస్ట్రీకి ఏపీ ప్రభుత్వం నుంచి ఎప్పుడూ సపోర్ట్ ఉంటుందని పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి చెబుతూనే ఉన్నారు. అప్పటినుంచి రిలీజ్ అయిన సినిమాలకు కూడా సపోర్ట్ ఇస్తూనే ఉన్నారు' అని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన.. దాని తదనంతర పరిణామాలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో కొత్త సినిమాలకు టికెట్ రేట్లు పెంచేది లేదని, బెనిఫిట్ షోలకూ అనుమతి ఇవ్వమని తెలంగాణ సర్కారు ప్రకటించడంతో చిత్ర పరిశ్రమ వర్గాలు ఒక్కసారిగా షాకయ్యాయి. మరో 20 రోజుల్లో సంక్రాంతి సందర్భంగా వరుస సినిమాలు బాక్సాఫీస్‌కు క్యూ కడుతున్నాయి. ఇందులో భారీ బడ్జెట్, అగ్ర కథానాయకుల సినిమాలు ఉండటంతో వాటి వసూళ్లపై తీవ్ర ప్రభావం పడనుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు నిర్మించిన 'గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం'లతో పాటు, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ నిర్మిస్తున్న 'డాకు మహారాజ్' కూడా సంక్రాంతికే విడుదల కానుంది. 'పుష్ప2'కు ఇచ్చినట్లే వీటికి కూడా ప్రీమియర్ షోలు, టికెట్‌రేట్ల పెంపు ఉంటుందని అంతా అనుకున్నారు. కానీ, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మొత్తం పరిస్థితులనే మార్చేసింది. సినిమాలకు సంక్రాంతి సీజన్ ఎంతో కీలకం. అగ్ర కథానాయకుడి నుంచి, చిన్న హీరో వరకూ కుదిరితే తమ మూవీని ముగ్గుల పండగకు తీసుకొద్దామని అనుకుంటారు. తెలంగాణ సర్కారు తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో సీఎం రేవంత్‌నే నేరుగా కలిసి, చిత్ర పరిశ్రమకు కలిగే నష్టాన్ని వివరించనున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి సినిమాల టికెట్ రేట్లు, ఇతర మినహాయింపుల విషయంలో చర్చించనున్నారు. ఇటీవలే నిర్మాత దిల్‌రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవిని ఇచ్చింది. ఆయన్ను తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్‌గా నియమించింది. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన వస్తే కానీ, తదుపరి కార్యాచరణ ఏంటన్నది తెలియదు.

ప్రశాంతంతగా న్యూ ఇయర్ వేడుకలు

మొదటిపేజీ తరువాయి..

ర్వహించాలని, ఉల్లంఘనలకు దిగితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ఏడాది రాచకొండ పోలీస్ శాఖ 253 డ్రగ్స్ కేసులు నమోదు చేసిందని, 521 నిందితులను అరెస్ట్ చేయడం ద్వారా రూ. 88 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను సీజ్ చేసినట్లు సుధీర్ బాబు వెల్లడించారు. ఇంకా, 30 మందికి జీవిత ఖైదు విధించడం ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ చలామణి నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇంకా, లోక్ అదాలత్ ద్వారా 11 వేలకుపైగా కేసులను పరిష్కరించినట్లు పేర్కొంటూ, ప్రజల భద్రత కోసం పోలీసులు కృషి చేస్తుండటాన్ని ఆయన వివరించారు. అంతేకాకుండా.. మోహన్ బాబు ఘటనపై స్పందిస్తూ.. మోహన్ బాబు కేసులో దర్యాప్తు పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, మోహన్ బాబు వాళ్ళు టైం అడిగారు ఆ టైం తరువాత అవసరమైన చర్యలు చేపడతామన్నారు సీపీ సుధీర్ బాబు. అవసరమైతే మోహన్ బాబుకు మరోసారి నోటీసులు జారీ చేస్తామని, బౌన్సర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు.

నో డిటెన్షన్ విధానం ఎత్తివేత

మొదటిపేజీ తరువాయి..

ఇకపై వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని 5, 8 తరగతుల విద్యార్థులు మళ్లీ అదే తరగతిలో చదవాల్సిఉంటుంది. విద్యాహక్కు చట్టం- 2019కు చేసిన సవరణ ప్రకారం దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాలు అందులో తెలుగు రాష్ట్రాలు మినహా, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే ఈ రెండు తరగతులకు నో డిటెన్షన్ విధానాన్ని తొలగించాయని కేంద్రం పేర్కొంది. గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం.. పరీక్షల్లో విద్యార్థి పైతరగతులకు ప్రమోట్ కావడంలో విఫలమైతే.. మళ్లీ పరీక్ష రాసేందుకు కొంత సమయం ఇస్తారు. ఫలితాల ప్రకటన తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. ఒకవేళ రీ-ఎగ్జామ్‌లోనూ ఫెయిల్ అయితే.. సదరు విద్యార్థులు మళ్లీ ఆయా తరగతుల్లోనే చదవాల్సి ఉంటుంది. ప్రాథమికోన్నత విద్య పూర్తయినంత వరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని దాదాపు 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తిస్తుందని కేంద్ర విద్యాశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలోని అంశం గనక ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చు. ఇప్పటికే 16 రాష్ట్రాలు దిల్లీ సహా రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఈ రెండ

సిర్పూర్ నియోజకవర్గం లో క్రిస్మస్ వేడుకలు

కౌటాల :డిసెంబర్ 23(ప్రజా జ్యోతి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లో సోమవారం కాగజ్నగర్ పట్టణం, కౌటాల మండలంలోని విజయనగరం లో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో

సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు. కాగజ్ నగర్ ఫాతిమా చర్చి, విజయనగరం క్యాథలిక్ చర్చిలో ఆయా ఫాదర్ ల సమక్షంలో క్రిస్మస్ కేకు కట్ చేసి పంపిణీ చేశారు. విజయనగరం గ్రామ పెద్దలు ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం తమ గ్రామంలో నిర్వహించే పండగలకు హాజరు కావాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా కౌటాల విజయనగరం మీదుగా గుడ్లబోరి వరకు గత ఏడాది కంకర వేసిన రహదారికి బీటి వేయాలని గ్రామస్తులు కోరారు. విజయనగరం, సైదాపురం, మరియాపురం గ్రామాలను గ్రామ పంచాయతీగా గుర్తించాలని ఎమ్మెల్యేకు గ్రామస్తులు విన్నవించుకున్నారు. గతంలో బూరెపల్లి వరకు నడుస్తున్న ఆర్టీసీ బస్సును తిరిగి పునరుద్ధరించాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం, కౌటాల చర్చి ఫాదర్ లు సీజో, టోమ్, భాజపా నాయకులు వాను పటేల్, తిరుపతి గౌడ్, సత్తయ్య, గ్రామ పెద్దలు, సిస్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బెల్లంపల్లి, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా బీ బెల్లంపల్లి నియోజకవర్గంలో ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ

ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన నియోజకవర్గ శాసనసభ్యుల గడ్డం వినోద్ వెంకటస్వామి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గానికి చెందిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు 195, మంది లబ్దిదారులకు 19,522,620 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేసిన బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి, ఆర్డిఓ హరికృష్ణ, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి అడిబిడ్డ కళ్యాణానికి కష్టం రాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తుంది అన్నారు,ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా , సంబంధిత అధికారులు, ఎమ్మార్వో , ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన విద్యాబోధన ...

బెల్లంపల్లి, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి)

అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని సోమవారం రోజున అంగన్వాడి ఉపాధ్యాయురాలు కృష్ణ పెల్లి మీనా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదారం అంగన్వాడి 3 కేంద్రంలో ఓం వీర్ బాల్ దివాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చిన్నారులచే డ్రాయింగ్ వేయించడం జరిగిందన్నారు. అలాగే కేంద్రానికి వచ్చిన తల్లులకు పిల్లల గురించి వారి మీద వికాసం వారి స్థితిగతుల గురించి వివరించడం జరిగింది . అలాగే ప్రతిరోజు చిన్నారులకు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఆటపాటలను నిర్వహిస్తూ నాణ్యమైన భోజనాన్ని కూడా అందించడం

జరుగుతుందన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ పర్యవేక్షణలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారానికి ఒకసారి వైద్య పరీక్షలు పిల్లల బరువు ఎత్తులను కూడా కేంద్రాల్లో చూపించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

బెల్లంపల్లి, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి)

బెల్లంపల్లి మున్సిపాలిటీలోని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేకు కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు, నూతన సంవత్సర శు

భాకాంక్షలు తెలిపిన స్థానిక శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి .. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులు ప్రేమ, శాంతి, సామరస్యానికి ప్రతీకలని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని క్రిస్టియన్ సమాజం ఆరోగ్యం, విద్య, మరియు సేవామూల్యాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని. క్రిస్టియన్ సోదరులు సాంఘిక సమతా సిద్ధాంతాలకు ఆచరణ రూపాన్ని అందించారని పేర్కున్నారు

క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని. క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అవసరమైన ఆర్థిక సహాయ పథకాలు, ఆశ్రమాల అభివృద్ధి, మరియు పుణ్యక్షేత్రాల పునరుద్ధరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.క్రిస్టియన్ సోదరులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేకంగా స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. విద్యా రంగంలో అవకాశాలు మరియు స్కాలర్షిప్స్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, మరియు మానవత్వంను పురస్కరించుకుంటుందన్నారు. ప్రజల మధ్య సామరస్యాన్ని పెంచే దిశగా ప్రభుత్వం సభ్యసమాజం మద్దతు తీసుకుంటుందని తెలిపారు..ప్రతీ వ్యక్తి సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేస్తూ, క్రిస్మస్ పండుగ సందేశాన్ని అందరితో పంచుకున్నారు. సమాజం అంతటా స్నేహసౌహార్దాలు విస్తరించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా , ఆర్డిఓ హరికృష్ణ , డి ఎం డబ్ల్యు ఓ రాజేశ్వరి , బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ , ఎమ్మార్వో జోష్ణ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ , బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు మూచర్ల మల్లయ్య , కౌన్సిలర్లు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు పట్టాలివ్వాలి

జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏవో కి వినతి పత్రం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి)

మండలం బాబురావు పేట శివారు సర్వే నెంబర్ 8 లో పేదల గుడిసెలు వేసుకొని రెండు సంవత్సరాలుగా ఎండను,

చలిని,వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అక్కడే కారు చీకట్లో కనీస సౌకర్యాలు లేకున్నా నివసిస్తున్నారు.విరి సమస్యను పరిష్కరించాలి బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదీ.సోమవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలందరూ కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి ఏవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బోడెంకి చందు చెన్నూరు ఏరియా కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తానన్న హామీలో ఇందిరమ్మ ఇళ్లు మొదటి ప్రాధాన్యతగా చెన్నూర్ మండలం గుడిసె వాసులకు ఇవ్వాలని, పట్టాలు కనీస సౌకర్యాలు మంచినీరు, విద్యుత్,రోడ్లు కల్పించి ,పేద ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాల గడిచిన పేదలు జానెడు జాగ కోసం పోరాటం చేస్తున్నారంటే, పాలకులు పేదల అభివృద్ధి పట్ల ఏంత శ్రద్ధ ఉందో అర్థం అవుతుంది.ఎన్ని ప్రభుత్వాలు మారిన పేదల జీవితాలు మారడం లేదు. కాబట్టి తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం,అధికారులు గుడిసె వాసులకు పట్టాలు, ఇందిరమ్మ ఇల్లు, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్యామల ఉమారాణి, సిడం సమ్మక్క నాగజ్యోతి, కావిరి రవి, శారద, బోన్ల సరిత, రాజేశ్వరి,పాయిరాల రాములు,రమాదేవి,రేణుక, యామిని,కుమార్, మధుకర్ గుడిసెవాసులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించిన కలెక్టర్.

నిర్మల్ అర్బన్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య,

వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మూడు పూటల కామన్ డైట్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ప్రత్యేక అధికారులంతా నిరంతరం వసతి గృహాల్లో అమలవుతున్న కామన్ డైట్ విధానాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ఆ తర్వాత ఇటీవలే జాతీయ స్థాయిలో అవార్డులు సాధించిన గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ముమ్ముందు జిల్లా ఖ్యాతిని మరింత చాటాలని ఆకాంక్షించారు. అధికారులు, సిబ్బంది మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో అవార్డు సాధించడానికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపి అవార్డు స్వీకరణ సందర్భంగా కలిగిన అనుభవాలను అధికారులతో పంచుకున్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అని రంగాల్లో రాణించాలి..

నిర్మల్ అర్బన్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)

మహిళలు అన్ని రంగాల్లో స్వశక్తితో ఎదగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

సోమవారం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'లోకల్ ఫర్ వోకల్' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈడిఐఐ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆరు మండలాల స్వయం సహాయక సంఘ మహిళలు చేతివృత్తులు, ఆహార పదార్థాలు, నిత్యావసర సరుకుల తయారీ, ప్యాకింగ్ పై శిక్షణను పూర్తి చేసుకొని వారు తయారు చేసిన వస్తువుల స్టాళ్ళను రిబ్బన్ కత్తిరించడం ద్వారా ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆర్థికంగా బలపడాలని తెలిపారు. మహిళా స్వయం సంఘాలలో చేరడం ద్వారా మహిళా సాధికారత సాధించవచ్చునని తెలిపారు. పొదుపు ఆవశ్యకతను మహిళలకు కలెక్టర్ వివరించారు. మహిళలు శిక్షణను పూర్తి చేసుకొని తయారు చేసిన వస్తువులను ఒకచోట అమ్మేందుకు వీలుగా తగు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. స్వయం సహాయక మహిళలు తయారు చేసిన వస్తువులను పరిశీలించి నాణ్యవంతంగా ఉన్నాయని అభినందనలు తెలియజేశారు. మహిళా స్వయం సంఘాల ఉత్పత్తులు కేవలం జిల్లాకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సప్లై చేసే విధంగా ఎదగాలన్నారు. మహిళా స్వయం సంఘాలకు శిక్షణను ఇచ్చిన ఈడిఐఐ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వాలు మహిళల ఎదుగుదలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగపరుచుకొని అన్ని రంగాలలో ఉన్నతంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు, సిడిపిఓ నాగమణి, లక్ష్మణచందా ఎంపీడీవో రాథోడ్ రాధ, ఈడిఐఐ ప్రాజెక్టు అధికారి భూపతి, మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగుల నిరవధిక దీక్ష కు సంఘీభావం తెలిపిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

నిర్మల్ అర్బన్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి.

నిర్మల్ జిల్లా కేంద్రంలోని %=ణూ% కార్యాలయం ఎదుట తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలంటూ నిరవధిక దీక్ష చేపడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగులు నిరవధిక దీక్ష చేపడుతున్న ప్రభుత్వం మొండి

వైఖరిని వీడటం లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వెంటనే ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు రావుల రాంనాథ్ గారు, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, మెడిసెమ్మె రాజు, సాగర్, ముత్యం రెడ్డి, పుస్పూర్ నర్సారెడ్డి, మార గంగా రెడ్డి, వీరేష్, విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మాసాయిపేట లో ఘణంగా హనుమాన్ విగ్రహం ప్రాణ ప్ర తిష్ట

కడెం, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):

మండలంలోని మాసాయిపేట గ్రామంలో నిర్మించిన నూతన హనుమాన్ మందిరం ను ఘ ణంగా ప్రారంభోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలో హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు సోమవారం ఘణంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా మూడు రోజుల పాటు ఆల

యంలో ప్రత్యేక హనుమాన్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు కొనసా గు తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమాల నిర్వహణకు ఆలయం ముస్తాబు అయ్యింది. సోమ వారం ఉ దయం నుండే గోపూ జ, గణపతి పూజ తదితర కా ర్యక్రమాలు నిర్వహించారు. అ నంతరం గ్రామ పుర వీధుల గుండా స్వామి వారి పల్లకీ శో భయాత్రను కన్నుల పండుగ గా నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు. ఇందులో గ్రామస్తు లు, భక్తులు, నాయకులు తది తరులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు

వోకల్ ఫర్ లోకల్

నిర్మల్ అర్బన్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)

ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునే వారి వివరాలు ఆన్ లైన్ లో లభ్యంగా లేనట్లయితే, ఆఫ్ లైన్ విధానంలో సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించవచ్చని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి ఫైజాన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైనప్పటికీ సర్వేలో తమ పేర్లు లేనివారు, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లకై దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఆన్ లైన్ లో నమోదు కాని యెడల తెల్ల కాగితంపై దరఖాస్తు రాసి, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసినప్పుడు ఇచ్చిన రశీదు జిరాక్స్ కాపీని దరఖాస్తునకు జత చేసి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంపీడీవో కార్యాలయాలలో, పట్టణ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చునన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొరకై పరిగణలోకి తీసుకుంటామని ఆ ప్రకటనలో తెలిపారు.

పండుగల శ్రీ సరస్వతి విద్యాపీఠం ఖేల్ కూదు పోటీలు

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 23 డిసెంబర్

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల బజార్ హత్నూర్ ఆధ్వర్యంలో జాతర్ల స్టేడియంలో సంకుల స్థాయి ఆటల

పోటీలు విద్యార్థుల మానసిక శారీరక వికాసం లక్ష్యంగా ప్రతి ఏటా శ్రీ సరస్వతి విద్యాపీఠంలో ఆటల పోటీలు నిర్వహించడం ఆనవాయితీ , ఈ ఆటలలో బోథ్, నేరండిగొండ, బజార్ హత్నూరు, గుడి గత్నూర్, ఇచ్చోడ, నార్నూర్ పాఠశాలల బాల బాలికలు కబడ్డీ ఖోఖో 100, 200, 400 మీటరు, హైజంప్, లాంగోజంప్, షాట్ పుట్, అంశాలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథితులుగా జాతర్ల సర్పంచ్ %ూ%. నాగో రావు, మాజీ ఎంపీటీసీ, బలరాం, పాఠశాల ఉ పాధ్యక్షులు %ఎ%. శంకర్, కార్యదర్శి %జూ%. రాజన్న గారు, జాతర్ల క్రీడ పాఠశాల ఉపాధ్యాయుడు %ఎష్ట%. సంతోష్ , ప్రదనాచర్యులు వోర్నీ, వెంకట రమణ గారు ఆచార్య బృందం విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో కబడ్డీ విభాగములో బాలురు బాలికలు ప్రథమ స్థానం, ద్వితీయ గుడి హత్నూర్ పాఠశాల వచ్చింది. ఖోఖో విభాగంలో బాలురు బాలికలు ప్రథమ బజార్ హాత్నూర్, ద్వితీయ గుడి హాత్నూర్, పాఠశాల రావడం జరిగింది. పరుగు పందెంలో 100%ఎ% బాలురు ప్రథమ దొంతుల యశ్వంత్ బజార్ హాత్నూరు, ద్వితీయ సంజయ్ బోథ్, బాలికలు ప్రథమ సీత నార్నూరు, ద్వితీయ అక్షిత బజార్ హత్నూర్. 200%ఎ% బాలురు ప్రథమ సంజయ్ నేరండి గొండ, ద్వితీయ యశ్వంత్ బోథ్. బాలికలు ప్రథమ చైతన్య బజార్ హత్నూర్, ద్వితీయ అంకిత నార్నూర్. 400%ఎ% బాలురు ప్రథమ విధ్యేశ్వర్ గుడి హత్నూర్ ద్వితీయ ఆకాష్ బజార్ హత్నూర్ బాలికలు ప్రథమ అరతి బజార్ హత్నూర్, ద్వితీయ అనసూయ నేరండిగొండ, లాంగ్ జంప్ ప్రథమ గుడి హత్నూర్. హిజంప్ ప్రథమ గుడిహత్నూర్. షర్ట్ పూట్ ప్రథమ బజార్ హత్నూర్ ద్వితీయ నార్నూర్ . అంశాలలో పాల్గొనడం జరిగింది.

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన

ప్రజావాణి కార్యక్రమానికి (45) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,ఆర్డీఓ ఇంచార్జ్ శ్రీనివాస రావు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

అమ్మఒడి అంబులెన్స్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే

అడ్డాకుల, డిసెంబరు 23 (ప్రజా జ్యోతి) వైద్యరంగం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం అడ్డాకుల, మూసాపేట మండలాలలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అమ్మఒడి (102) అంబులెన్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూర్ నాగిరెడ్డి, బ్లాక్

కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, డిసిసి కార్యదర్శులు గంగుల విజయ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, యువత మండల అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, తాసిల్దార్ మదన్ మోహన్ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీఓ విజయ్ కుమార్ యాదవ్, నాయకులు రాములు, బాలయ్య, నాగార్జున రెడ్డి, హేమ వర్ధన్ రెడ్డి, హనుమంతు, ప్రేమ్ కుమార్, మోహన్, పాల్గొన్నారు.

సాటి మనిషి ప్రాణాల్ని కాపాడిన నారాయణపేట జిల్లా యువ శక్తి ఫౌండేషన్ మెంబర్ పుష్పలత

మానవసేవే మాధవసేవా యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్23:
నారాయణపేటజిల్లా కేంద్రానికి చెందిన శ్రీనివాసులు మార్గమధ్యమంలోఇంటికి వెళ్తున్న సమయంలో వెనకనుంచి వెహికిల్ ఢీకొట్టడంతో పాలమూరు జిల్లా నవోదయ హాస్పిటల్ లో అడ్మిట్ చేయడం జరిగింది.కాలు మొత్తం విరిగిపోవడంతో వెంటనే ఆపరేషన్ చేయాలి లేకపోతే చాలా ప్రమాదం అతనికి రక్తం చాలా తక్కువగా ఉంది అని డాక్టర్స్ నిర్ధారించి కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అరుదుగా దొరికే బి నెగటివ్

బ్లడ్ బ్యాంకులలో ఎక్కడ దొరకకపోవడంతో 3రోజులు ఆపరేషన్ ఆపడం జరిగింది.చివరికి కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధుని ఆశ్రయించడంతో వెంటనే స్పందించి ఫౌండేషన్ మెంబర్ పుష్పలతకు సమాచారం ఇవ్వగా మానవత్వంతో స్పందించి సాటి మనిషిని కాపాడాలని ముందుకు వచ్చి రాత్రి సమయంలో రక్తదానం చేయడం జరిగింది. పుష్పలతకు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, పుష్పలత, రాజేశ్వరి,నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్పు సైకిలింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థికి ఘనంగా సన్మానం

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన ట్రైనీ కలెక్టర్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వారి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఈ నెల 20న మక్తల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ 10.కి.మీ. రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలలో మఖ్తల్ ఎంపీపీఎస్ (జిపి)ఐదవ తరగతి విద్యార్థి భరత్ కుమార్ పాల్గొని, అసమాన శక్తిని ప్రదర్శించి సబ్ జూనియర్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం పొంది, సీఎం కప్ రాష్ట్రస్థాయి సైకిలింగ్ క్రీడలకు ఎంపికైనట్లు, జిల్లా సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ద్వారా సమాచార అందినట్లు, పాఠశాల హెచ్ఎం పరంధాములు,ఎస్ జి టి టీచర్, కోచ్ బి.దీప సోమవారము ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి సీఎం కప్పు సైకిలింగ్ పోటీలకు ఎంపికైన భరత్ కుమారును, అందుకు కృషిచేసిన ఎస్జీటీ టీచర్ బి. దీపను నారాయణపేట జిల్లా ట్రైనీ కలెక్టర్ ఐఏఎస్ గరిమ నరోల్ల ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే పాఠశాలలో ఈ నెల 23న రాష్ట్రస్థాయి సీఎం కప్పు సైకిల్ పోటీలకు ఎంపికైన భరత్ కుమార్ ను హెచ్ఎం పనుందాములు , ఉపాధ్యాయులు బి. దీప బాబు, శ్రీవిద్య, అశోక్ ఘనంగా సన్మానించి అభినందించారు. పాఠశాల హెచ్ఎం పరంధాములు మాట్లాడుతూ మొదటిసారిగా మా పాఠశాల విద్యార్థి భరత్ కుమార్ సీఎం కప్ రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన అందులకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, విద్యార్థి భరత్ కుమారును,కృషిచేసిన టీచర్ బి. .దీపను అభినందించారు.

14వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల సమ్మె..

వనపర్తి, డిసెంబరు 23 (ప్రజా జ్యోతి):
సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 14వ రోజుకు చేరింది. సోమవారం

వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ సమీపంలోని ధర్నా చౌక్ లో సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నిరవధిక సమ్మె కార్యక్రమం చేపట్టారు. వారు సందర్భంగా మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ, పే స్కేల్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలో రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, వ్రాత పరీక్షా ద్వారా జిల్లా కలెక్టర్, చైర్మన్ ఉన్న కమిటి ఇంటర్వ్యూలలో ప్రతిభ ఆధారంగా ఎంపికై వివిధ స్థాయిలలో ఉద్యోగాలు చేస్తున్నామని పేర్కొన్నారు. సుమారు 18 సం.ల నుండి 19600 మందికి పైగా ఉద్యోగులు పాఠశాల విద్య మెరుగు కోసం కృషిని అందిస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చెయ్యాలన్నారు. తక్షణమే ఉద్యోగ భద్రత తో కూడిన పే స్కేల్, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. ఎస్ఎస్ఎ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ విద్యాశాఖ నియమకాలలో వెయిటేజ్ కల్పించి, సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి రీ ఎంగేజ్ విధానాన్ని తీసేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల వనపర్తి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి వహీద్, గౌరవ అధ్యక్షులు శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు లోహిత, అన్ని మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగుల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం బస్సు జాత కార్యక్రమం

(ప్రజా జ్యోతి (వంగూర్ డిసెంబర్ 23
ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్సు జాత కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్సు జాత డిసెంబర్ 24 నాడు ఉదయం 9 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంటున్న బస్సు జాత కార్యక్రమాన్ని వంగూరు మండల ఆశా వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు ఆశా వర్కర్స్ యూనియన్ వంగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు కే సూర్య కళ బి సూర్యకళలు కోరారు సోమవారం వంగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో బస్సు జాత వాల్ పోస్టర్లను విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనయని వారు విమర్శించారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాలని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు నీటి మీద రాతలుగా మిగిలాయని అన్నారు సంవత్సర కాలంలో సమస్యను పరిష్కరించాలని మంత్రులకు అధికారులకు ఎన్నోసార్లు విన్నవించిన నేటికీ పరిష్కరించలేదని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు

ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా పెండింగ్ పల్స్ పోలియో లెప్రసీ డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు నేను పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాండ్లు నిర్మల అలివేల లక్ష్మమ్మ జ్యోతి ఆశా వర్కర్స్ శ్యామల వసంత పార్వతమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు

ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23:
అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో శ్రీ

సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్లో సోమవారం రోజున సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరపడం జరిగింది. ముందుగా బైబిల్ వాక్యాన్ని విద్యార్థుల ద్వారా చదివించిన అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకలనుప్రారంభించారు.స్కూల్ కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు మీఅందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు అంటూ సామెతల గ్రంథం నుండి బాలుడు నలవవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దాని నుండి తొలగిపోడు అంటూ విద్యార్థులు వినిపించడం జరిగింది.మీరుఅంత మంచి లక్షణాలను పెంపొందించుకోవాలని కులాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం విద్యార్థుల లక్షణమని పాఠశాల కరస్పాండెంట్ మధులిక రెడ్డి అన్నారు.అదేవిధంగా యేసు క్రీస్తు జన్మించిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం మన అందరికీ అదృష్టంగా భావించాలని అందరూ సోదర భావాలతో మెలగాలని క్రిస్మస్ కేక్ కటింగ్ చేశారు. అనంతరంబహుమతులు,స్వీట్స్.చాక్లెట్స్ ఇస్తూ ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్న ఉపాధ్యాయులు

మరియు విద్యార్థులు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. కరస్పాండెంట్ మధులిక రెడ్డి,ప్రిన్సిపాల్ నందిని. ఉపాధ్యాయులు ప్రభాకర్,ప్రమీలరాణి. అమూల్య.ప్రియాంక. తిప్పన.మరియు తదితర అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ నర్సులను ల్యాబ్ టెక్నీషియన్స్ రెగ్యులర్ చెయ్యాలి

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నీ కలిసి వినతిపత్రం ఇచ్చిన డాక్టర్.ప్రేమ్ కుమార్ సామజిక విప్లవకారుడు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23:
అలంపూర్ ఎర్రవల్లి మండలం యాక్తాపురం గ్రామనికి చెందిన

సామాజిక విప్లవకారుడు డాక్టర్.ప్రేమ్ కుమార్ హైదరాబాదులోని తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి చాంబర్ లో డాక్టర్ ప్రేమ్ కుమార్ సామాజిక విప్లవకారుడు మర్యాదపూర్వకంగా కలిసి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. ఔట్సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్,నర్సులకు. ఎన్నో ఏళ్ళుగా వెట్టి చాకిరీ చేస్తూ జీవనం గడుపుతున్న ల్యాబ్ టెక్నీషియన్ లను ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు నర్సులను 2.ఏ.ఎన్.ఎం రెగ్యులర్ చెయ్యాలనీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నీ కలిసి వినతిపత్రం అందజేశారు.వైద్య ఆరోగ్య శాఖలో వారి సేవలు ఎంతో అమూల్యమైనవి అని వారి జీవితాలు ఫణంగా పెట్టి కరోనా సమయంలో వారు పని చేసారు వారిని రెగ్యులర్ చెయ్యాలనీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని.పే స్కేల్ వర్తింపచెయ్యాలని. ల్యాబ్ టెక్నీషియన్ నర్సింగ్ నియామకాల్లో 50 % మార్క్స్ వెయిటేజ్ ఇవ్వాలని.ఎక్స్‌గ్రేసియా ఆరోగ్యభీమా వర్తింపజేయాలని ఎటువంటి రాత పరీక్ష లేకుండా వీరిని రెగ్యులర్ చెయ్యాలనీ జనాభా ప్రాతపదికన సబ్ సెంటరు ఏర్పాటుచేయాలని గత ప్రభుత్వం ల్యాబ్ టెక్నీషయన్లు ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు నర్సుల సమస్య పరిష్కారానికి వేసిన త్రిసభ్య కమిటీ ద్వారా న్యాయ పరమైన చిక్కులు తొలగించి వీరిని రెగ్యులర్ చెయ్యాలనీ వైద్యఆరోగ్య శాఖమంత్రి నీ కోరినట్లు,సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.ఈ కార్య క్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ద్వితీయ బహుమతి

వనపర్తి, డిసెంబరు 23
రతన్ టాటా కప్ సౌత్ ఇండియా న్యూ మార్ట్ కుంగ్ ఫూ కరాటే డు థాయిక్వాండో ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలు ఇటివలే షాద్ నగర్ లో జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న వనపర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ హరిజనవాడ విద్యార్థులు తమ చక్కటి ప్రతిభను కనబరిచారు. పాఠశాలలో ఏడోవ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థి రంగస్వామి చక్కటి ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి గెలుపొందారు. రంగస్వామిని ట్రైనర్ గా వ్యవహరించారు. మాస్టర్ రాము, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

యాసంగి పంటకు జూరాల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ రెగ్యులేటర్ కి ప్రత్యేక పూజలు చేసి 820 క్యూసెక్కుల సాగునీటి విడుదల చేసారు మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఈ ఏడాది వర్షాలు బాగా కురియడంతో జూరాల జలాశయంలో ఆశించిన మేరకు నీటి నిల్వ ఉండటం ఆయకట్టు రైతులు యాసంగి పంటలు పండించుకోవడానికి జూరాల ఎడమ కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసామని ఆయన అన్నారు, సాగు నీటిని పొదుపుగా వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.పాలమూరు జిల్లా వరప్రదాయిని ప్రియదర్శిని

జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ఆయకట్టు రైతులకు యాసంగి పంటకు,నీటిని విడుదల చేయాలని ఉద్దేశంతో, అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ ద్వారా రైతులకు సాగునీటి అవసరాలకు 820 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం సంతోషకరమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ అమరచింత మండల అధ్యక్షుడు కే.జీ మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అమరచింత పట్టణ అధ్యక్షుడు ఎస్ ఎం అరుణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా ఏకరీతి దుస్తుల పంపిణీ

వనపర్తి, డిసెంబరు 23 (ప్రజా జ్యోతి) :
క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సీఎం కప్, రాబోయే రోజుల్లో జరిగే పాఠశాల క్రీడలలో విద్యార్థులు క్రీడా ఏకరీతి దుస్తులతో పాల్గొనేలా పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే వనపర్తిలోని హరిజనవాడ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయిని రంగనాయకమ్మ ఆలోచన మేరకు ఆమె

మిత్రురాలైన నాగమణి వట్టెం సంఖ్యల సుహాసిని, శ్రీనివాస్ ముదిరాజ్ ముగ్గురు పదివేల చొప్పున ఖర్చు చేసి విద్యార్థులకు 22 జతల క్రీడా ఏకరీతి దుస్తులను పంపిణీ చేశారు. వీటిని సోమవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ దాతలను అభినందించారు. క్రీడలు విద్యార్థులకు శారీరక మానసిక వికాసాన్ని కలగజేస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నయ్య, వాకిట రవికుమార్, విజయభాస్కర్, వెంకట్ రాములు, రుక్ముద్దీన్, రంగన్న, అరవిందు, బాలస్వామి, వరలక్ష్మి, నాగరాజు, సందీప్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీ.వీ.నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

భారతదేశానికి మొట్టమొదటి ప్రధాని పి. వీ.నరసింహారావు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23:
అలంపూర్ ఎర్రవల్లి మండల కేంద్రంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో పి. వీ.నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ,భారత రాజకీయాలలో అపరచానికుడు అనే పేరు గాంధీ నెహ్రూ కుటుంబాలకు చెందిన తొలి కాంగ్రెస్

నేతగా ప్రధాని పదవి కాలాన్ని పూర్తిచేసిన అరుదైన ప్రతిష్ట మైనారిటీ ప్రభుత్వాన్ని నిలకడగా నిబ్బరంగా ఐదేళ్లు నడిపించిన తెలుగు నేతృత్వం ఇవన్నీ తలుచుకోగానే గుర్తుకు వచ్చే పేరు పాములపర్తి వెంకట నరసింహారావు సీతారామారావు రుక్మాబాయమ్మ పుణ్య దంపతులకు 28 జూన్ 1921న జన్మించారు వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు రత్న బాయిలు పి.వీ.ని దత్తత తీసుకున్నారు.ఈ విధంగా దేశ పితాని కోరిన మహామనిషి స్థిత ప్రజ్ఞుడు సంక్షోభ సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను అడ్డుకు చేర్చిన అసమాన్యుడు తనవారినే కాదు రాష్ట్రాన్ని దేశాన్ని దుఃఖ సాగరంలో ముంచి డిసెంబర్ 23వ తేదీన 2004 సంవత్సరమున గుండెపోతుతో కన్నుమూశారు. స్థిత ప్రజ్ఞుడు. సంస్కరణశీలి న్యాయ శాస్త్రజ్ఞుడు అందరికీ అనుకూలతగా మన తెలంగాణ మహనీయుడు సాహిత్య సుగందాలకు వెదజల్లిన వాడు లోపలి మనిషిని అందంగా ఆవిష్కరించిన వాడు ఎదిగిన కొద్ది ఒదిగి ఉండడం తెలిసినవాడు దక్షిణ భారత దేశానికీ మొట్టమొదటగా ప్రధాని పీఠం అదృష్టంచిన వాడు పీ.వీ.నరసింహారావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జోగుల రవి. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి,భాస్కర్ రెడ్డి,వెంకటన్న అల్లబకాస్. బజారి,రాజ్ కుమార్. శాంతన్న,ఎం.వెంకటేష్. బలరాం,నారాయణ. రాముడు,ఈదన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని ఘనంగానివాళులర్పించడం జరిగినది.

ఆరవ రోజుకి చేరిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష

గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 23:
గద్వాల్ జిల్లా కేంద్రంలో కోర్టు సమీపంలో ఆరవ రోజున నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు జిల్లా కోర్టును పూడూరు శివారులోకి న్యాయస్థానాలను తరలించ వద్దన్నా డిమాండ్ తో న్యాయవాదుల చేపడుతున్న రిలే నిరసన దీక్షలు సోమవారానికి ఆరోవ రోజుకి చేరుకున్నాయి.దీక్షలో యువ న్యాయవాదులు

ఎస్ జి.ప్రవీణ్ కుమార్,కె సురేష్,కావలి వెంకట్. గౌడంపల్లి మహాలక్ష్మి కూర్చున్నారు.సీనియర్ న్యాయవాదులు ఇస్మాయిల్,శ్రీకాంత్. రాధాకృష్ణ రెడ్డి.విష్ణు వర్ధన్ రెడ్డిలు పూలమాలు వేసి వారిని దీక్షలోకి ఆహ్వానించారు.

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

కొడకండ్ల / జనగామ, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) : ఈనెల 28, 29, 30వ తేదీలలో నల్లగొండలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) 6వ రాష్ట్ర మహా సభల గోడపత్రికలను సోమవారం టిఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా కార్యదర్శి పత్తి వెంకటాద్రి, కొడకండ్ల మండలం ప్రధాన కార్యదర్శి వి. సోమయ్య మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ప్రభాకర్, ఉపాధ్యాయులు కిష్టయ్య, మౌనిక, రాములు, సుజిత్, శేఖర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీవీ నరసింహారావు వర్ధంతి కార్యక్రమం

కొడకండ్ల / జనగామ, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి): మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా సోమవారం కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో కొడకండ్ల పట్టణ పార్టీ అధ్యక్షుడు మసురం రవీందర్ ఆధ్వర్యంలో పివి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు బహుభాషా వేత్త, రచయిత అని, ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి భారతదేశాన్ని అగ్ర దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకువచ్చారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పీవీ వర్ధంతి వేడుకలు

తొర్రూరు, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలను సోమవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పీవీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సోమ రాజశేఖర్ మాట్లాడుతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు ఆర్థశాస్త్రం, చరిత్ర,చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ 4 వ ముఖ్యమంత్రి గా విశేష సేవలందించిన తెలంగాణ ముద్దుబిడ్డ అని కొనియాడారు. ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972 లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్థను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచ్చారని, పీవీ హాయంలోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్థులకు గురుకుల విద్య ను ప్రారంబించారని,దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని గా పగ్గాలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మాహా మేధావి,పార్టికి కష్ట కాలంలో అండగా,అధిష్టానానికి విధేయుడిగా ఉన్నాడని, భాబ్రి మసీదు వివాదం 1991 ఆర్థిక మాంద్యం,మహారాష్ట్ర లో బారీ భూకంపం లాంటి సంఘటనల ను సమర్దవంతంగా ఎదుర్కొన్నన్న వ్యక్తి పివి నరసింహ రావు అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నర్కూటి గజానంద్,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలీల్,కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి,ధరావత్ సోమన్న,గంజి ప్రసాద్ రెడ్డి,నల్లపు రాజు,దొంగరి శంకర్,కిషన్ యాదవ్,ముద్దసాని సురేష్, వెంకన్న యాదవ్, మహేష్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,వెలుగు మహేశ్వరి, మనోహర్,మధు, చిదిరాల రవి, కుమార్,వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలతోనే ఆర్థిక వెసులుబాటు

*మండల కో ఆర్డినేటర్. ఐనాల పరశురాములు

మరిపెడ,డిసెంబర్23(ప్రజాజ్యోతి) పొదుపు సంఘాలతోనే ఆర్థిక వెసులుబాటుకలిగి అభివృద్ధి చెందుతారని ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో-ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటీ లోని లోక్యతండ,మండలంలోని పురుషోతామాయగూడెం గ్రామాల్లో ప్రగతి సేవాసమితి ఆద్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భగా ఐనాల పరశు రాములు మాట్లాడుతూ మహిళలు,రైతులు, కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేసే వారు వయసు,కుల, లింగ బేధం లేకుండా ప్రతి ఒక్కరు పొదుపు సంఘాలుగా ఏర్పడి పొదుపు చేసుకొని ప్రస్తుత పరిస్థితులకు అనగుణంగా ఆర్థిక వెసులు బాటు కల్పించుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ జిన్న లచ్చయ్య,మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బాణోత్ సరిత, పురుషోత్తమాయగూడెం గ్రామ కో-ఆర్డినేటర్ దాట్ల రమ,పొదుపు సంఘాల సభ్యులు ఎల్లయ్య,పానుగోత్ దేవి,యాకమ్మ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

* రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ
* క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి కేక్ కట్ చేసి, పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేసిన మంత్రి

వరంగల్సిటీ,జ్యోతిన్యూస్: ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఓ సీటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, పాస్టర్లలతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేసి, నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పాస్టర్ లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేసి అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఏసు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని యావత్తు మానవాళికి మార్గదర్శకత్వం చేసేవి అని తెలిపారు. ఏసుక్రీస్తు మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ప్రపంచానికి బోధించిన శాంతి దూత యేసు అని అన్నారు. ఈ సందర్భంగా లేబర్ కాలనీ సిబిస్సి చర్చి అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల నిధుల జీవో ప్రతిని మంత్రి పాస్టర్లకు అందజేశారు. క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు. దేశంలో సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో ఎన్నడు లేని విధంగా చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులు ఆధుర నీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. క్రైస్తవుల సంక్షేమం కోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని చెప్పారు. క్రైస్తవ సోదరులు వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నట్లయితే వారికి మెడికల్, గ్రూప్ ఇన్సూరెన్స్ కొరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు. ఈ సందర్భంగా పాస్టర్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కొండ సురేఖతోపాటు మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొని ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు. తెలియజేశారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం మానవసేవయే మాధవసేవయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలను అధికారిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జి డబ్ల్యు ఎం సి వ్యాప్తంగా ఉన్న 220 చర్చలను విద్యుద్దీకరించడంతోపాటు శానిటేషన్, జంక్షన్లో వద్ద స్టార్ల ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వినయం, కరుణను ఆచరాత్మకంగా చూపించిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించుటకు అధికారులు క్రైస్తవ సంఘాలు పాస్టర్లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మన చిన్న తనంలోనే జీవితంలో నైతిక విలువలు పాటించితే శాంతా క్లాస్ బహుమతులు ఇస్తారని చెప్పేవారని గుర్తు చేశారు. దేశ సంతోష సూచిక వినయం, కరుణ ద్వారానే నిర్ధారించడం జరుగుతుందన్నారు.

సోదరాభావం వినయ కరుణతో సంతోషంగా మనమందరం జీవించవచ్చున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో క్రైస్తవులకు మంత్రి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, పల్లం పద్మ, భోగి సువర్ణ, బైరబోయిన ఉమ, సురేష్ జోషి, చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ, కావేటి కవిత, మరుపల్ల రవి, బాల్నే సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఫుర్ఖాన్, జిల్లా మైనార్టీ, బీసీ సంక్షేమ అధికారులు పుష్పలత, రమేష్, తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర రావు, వివిధ క్రీస్తవ సంఘాల పాస్టర్లు జగ్జీవన్ బాబ్జి, పి ఆర్ సల్మాన్, దీన్ దయాల్, ప్రేమ అరుణ్, ఫాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా ముఠా అరెస్ట్

* 160 కిలోల గంజాయి స్వాధీనం
* జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి బ్యూరో డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి): గంజాయి రవాణా చేస్తున్న నలుగురు సభ్యులు గల అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, వారి నుంచి 160 కిలోల గంజాయి, మరియు షిఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మీడియా సమావేశంలో తెలిపారు. గంజాయి అక్రమ రవాణా గురించి నమ్మదగిన సమాచారం మేరకు ఘనపురం ఎస్సై అశోక్ మరియు తన సిబ్బందితో కలిసి రవి నగర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ములుగు వైపు నుంచి భూపాలపల్లి వైపు వెళ్తున్న స్విఫ్ట్ కారు నెంబరు AP 29 AC 6115 ఆపి ఆ వాహనాన్ని తనిఖీ చేయగా 75 ప్యాకెట్లలో సుమారు 160 కిలోల గంజాయి కనిపించగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా వారి పేర్లు తోట మాధవరావు, ద్వారపూడి, మండపేట మండలం, ఈస్ట్ గోదావరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్,2 బీమ్ ప్రసాద్ కారిచిత్రకొండ,ఒరిస్సా3 సోమరు టాక్రి ఒరిస్సా 4 మక్కువ మోసిస్ విశాఖపట్నం, వారందరూ కలిసి ఒక ముఠాగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం మండలం దారకొండ గ్రామంకు చెందిన బాబురావు వద్ద 160 కిలోల గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేసి భూపాలపల్లి పరిసర ప్రాంతాలలో అమ్ముటకు స్విఫ్ట్ కారులో తీసుకొని వస్తుండగా ఘనపురం పట్టుపడ్డారు. నలుగురు వ్యక్తులని అరెస్టు చేసి స్విఫ్ట్ కారు మరియు 160 కిలోల గంజాయి స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి నిందితులని కోర్టు ఎదుట హాజరు పరచడం జరుగుతుందని ఎస్పి అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గంజాయి అక్రమ రవాణా మరియు సేవిస్తున్న వారి మీద పోలీసులు పటిష్ట నిఘా పెట్టి పూర్తిస్థాయిలో గంజాయిని నియంత్రించుటకు, అలాగే జిల్లా ను గంజాయి రహిత జిల్లాగా మార్చే లక్ష్యంగా జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని, గంజాయి నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గంజాయి అక్రమ రవాణా నిందితులను పట్టుకోవడంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన భూపాలపల్లి డీఎస్పీ ఎ.సంపత్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, చిట్యాల సీఐ మల్లేష్ మరియు సీసీస్ ఎస్ఐలు ఏం సాంబమూర్తి, జె. రమేష్, ఘనపురం ఎస్సై అశోక్ సిసిఎస్ సిబ్బంది మరియు గణపురం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించినారు.

బేటి బచావో- బేటి పడావో అవగాహన సదస్సు

మరిపెడ,డిసెంబర్23(ప్రజాజ్యోతి) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి లోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో "బేటి బచావో" "బేటి పడావో"అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ అమ్మాయిని రక్షించండి అమ్మాయిని చదివించండి బాలికలు వాళ్ళకి ఉన్న హక్కులను సద్వియోగము చేసుకోవాలని నేడు అమ్మాయిలకు, మహిళలకు రోజు రోజుకు వారిపై లైంగిక వేదింపులకు,హింసకు గురి అవుతున్నారని వారికి రక్షణ కరువైందని అమ్మాయిలు వారికి వారు సమస్యలను పరిష్కరించే విధముగా తల్లి తండ్రులు,సమాజం వారిని గుర్తించే విధముగా మలచుకోవాలని తల్లి తండ్రులు ఆడపిల్ల అంటె గర్వముగా చెప్పుకునేవిధముగాపేరుతీసుకురావాలని తెలియచేయదము జరిగింది బాల్య వివాహాలు గురించి,మరియు హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181, 100, 1930 గురించి చెప్పడము అయినది.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ మురళి కృష్ణ గారు, పాఠశాల యాజమాన్యం, విధ్యార్థులు మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ అరుణ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

అబాకస్ వేద గణిత పోటీలలో విజయం సాధించిన ప్రొబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు

ఘనపూర్, ప్రజాజ్యోతి డిసెంబర్ 23: పరకాలలో జరిగిన జోనల్ స్థాయి అబాకస్ వేద గణిత పోటీలలో మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హై స్కూల్, విద్యార్థిని విద్యార్థులు విజయం సాధించారు వేద గణిత పోటీల్లో స్టార్ జూనియర్స్ లో ఎం అద్వైత్ సెకండ్ ప్రైస్ జూనియర్ లెవెల్ లో ఎస్.కె సమీనా థర్డ్ ప్రైస్ సీనియర్ లెవెల్ లో జి రాజేష్ థర్డ్ ప్రైస్ సాధించారు.విజేతలకు నిర్వాహకులు ప్రమోద్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.అభినందించారు ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ సార్ గారు మరియు కరస్పాండెంట్ పి శివశంకర్ డైరెక్టర్స్ యల్ యాదగిరి జగన్ మరియు టీచర్స్ ఎం సుష్మ ఎం స్వేచ్చారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం..

*ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 23. క్రీడల్లో గెలుపోటములు సహజం అని, ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా గెలుపొందేందుకు కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం గణపురం మండలం సీతారాంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన వన్ వర్డ్ వన్ యూనియన్ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి సీతరాంపూర్ షటిల్ ప్రీమియర్ లీగ్ సీజన్ - 2 టోర్నమెంట్ ముగింపు, బహుమతుల అందజేత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విన్నర్ టీం కు రూ.10 వేలు, రన్నర్ టీం కు రూ.5 వేల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతమిస్తుందని ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీ డల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం వృద్ధి చెందుతుందన్నారు. అదేవి ధంగా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు. గెలవలేనన్న ఆశ లేనివాడు ఆటకు ముందే ఓడిపోతాడని, ప్రతి క్రీడాకారుడు పట్టుదలతో ఆడాలని సూచించారు.

జిల్లాస్థాయి సీఎం కప్‌లో ప్రతిభ కనబరిచిన మరిపెడ విద్యార్థులు

మరిపెడ,డిసెంబర్23(ప్రజాజ్యోతి) సీఎం కప్ క్రీడాపోటీలుమహబూబాబాద్ జిల్లాస్థాయి లో డిసెంబర్19నుండి డిసెంబర్ 21 వరకు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో మరిపెడ ఉన్నత పాఠశాలకు చెందిన బి.లోకేష్, ఏడవ తరగతి యోగాసనాల్లో జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. బి.గౌతమి ఏడవ తరగతి బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగింది.ఎం పూజ బ్రాంజ్ మెడల్ గెలుచుకుంది.ఇదే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గంగోత్రి, కబడ్డీలో స్టేట్ లెవెల్ కు ఎంపిక కాబడింది.జిల్లా స్థాయిలో గెలుపొందిన వీరంతా డిసెంబర్ 27,2024 నుండి జనవరి 2వరకు హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు.ఈ సందర్భంగా విజేతలను మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు జె.రాజ కుమారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు,స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి,శ్రీశైలం,ప్రకాష్,రమేష్ రెడ్డి,లెనిన్,సారయ్య,జహెదా, బాబురావు, సుధ, మంజు శ్రీ, విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

పల్లార్గూడా రేషన్ డీలర్ మృతి..!

* మృతదేహానికి ఘన నివాళుర్పించి శవయాత్రలో పాల్గొన్నా సంగెం మండల రేషన్ డీలర్లు

సంగెం,(ప్రజాజ్యోతి): మండలంలోని పల్లార్గూడ గ్రామ రేషన్ షాప్ డీలర్ కక్కెర్ల సమ్మయ్య ఆదివారం రాత్రి మృతిచెందాడు. సోమవారం రోజున సంగెం మండల గిర్థవర్ బాలాజీ,జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి దామోదర్,ఖిలా వరంగల్, గీసుకొండ మండలాల అధ్యక్షులు మంద భారతి రాంచంద్రం, శంకర్ రావు,ఖిలా వరంగల్ ప్రధాన కార్యదర్శి మహేందర్,తో పాటు సంగెం మండల రేషన్ డీలర్లు పాల్గొని సమ్మయ్య మృతదేహానికి ఘన నివాళులు అర్పించి శవయాత్రలో పాల్గొన్నారు.

ముగిసిన చిన్నపాక సుశీల-యకయ్య రాజు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు..!

సంగెం,(ప్రజాజ్యోతి): మండలంలోని తిమ్మాపురం గ్రామంలో చిన్నపాక సుశీల-యాకయ్య,చిన్నపాక రాజు గార్ల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు చిన్నపాక చంద్రకళ-రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన శెట్టల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ క్రీడలలో గెలిచిన క్రీడాకారులకు మొదటి బహుమతి వేల్పుల అఖిల్ యాదవ్ వర్కల ప్రదీప్, రెండవ బహుమతి కొల్కనూరి రాజు,భాషబోయిన మణికంఠ, బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మాజీ వైస్ ఏంపిపి మల్లయ్య,సొసైటీ చైర్మన్ కుమారస్వామీ,మాజీ సర్పంచులు గన్ను శారదా-సంపత్,మాదినేని రాంరెడ్డి,ఉపసర్పంచ్ సారంగపాణి,బిసి సంఘం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్,బహుమతులు అందజేసి మాట్లాడారు.ఈ సందర్భంగా సంగెం మండల మాజీ వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య మాట్లాడుతూ..యువ క్రీడాకారులు మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ క్రీడా పోటీలు విజయవంతం చేసిన చిన్నపాక రాకేష్ ను గ్రామస్తులు యువకులు మహిళలు సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కోడూరి రాజు,ఇటికాల బాబు, విరొల్ల క్రాంతికిరన్,ఇటీకాల అనిల్,కొల్కనూరి రాకేశ్, పండుగ ప్రశాంత్, ఇటీకాల కరుణానిధి,బబ్లూ,విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం

వరంగల్ సిటీ, ప్రజాజ్యోతి: లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320ఎఫ్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ వారియర్స్ ఆధ్వర్యంలో సిపిఆర్ కార్డియో పల్మనరీ రీసెర్సిటేషన్ పై అవగాహన కార్యక్రమం సోమవారం నగరంలోని శంభునిపేట ప్రభుత్వ హైస్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్ డాక్టర్ రాజగోపాల్ ఆకారపు సుమారు 200 మంది హై స్కూల్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించి, సిపిఆర్ ఎలా చేయాలో ఎలాంటి పరిస్థితుల్లో చేయాలో ఎలాంటి వారికి చేయాలో స్పెసిమన్స్ పైన చేసి చూపించి కొందరు విద్యార్థులతో కూడా చేయించడం జరిగింది. సడన్ కార్డియాక్ అరెస్టు వలన ఎంతో మంది మరణిస్తున్నారు ఈ అవగాహన కార్యక్రమం వలన ఏ ఒక్కరిని మనము బ్రతికించిన ఈ కార్యక్రమం సక్సెస్ అవుతుందని ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండి మిగతా వారికి కూడా అవగాహన కల్పించాల్సిందిగా కోరారు. స్కూల్ టీచర్స్ అందరికీ వారియర్స్ క్లబ్ సభ్యులందరికీ ఈ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ శేర్ల అనిల్ కుమార్, కార్యదర్శి లయన్ కందికొండ కుమారస్వామి, డైరెక్టర్స్ లయన్ ఎండి యాకూబ్ పాషా, లయన్ జగన్నాథం, లయన్ కందికొండ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పిన మేధావి మాజీ ప్రధాని పీవీ

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి

రాయపర్తి ,డిసెంబర్ 23 ,ప్రజా జ్యోతి. తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి ఆయన స్మృతులను గుర్తూ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహు భాషా పండితుడు అపర మేధావి బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావు అని ఆయన కొనియాడారు.

ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలి

క్రిస్మస్ ప్రేమ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల

తుంగతుర్తి, డిసెంబర్ 23, (ప్రజాజ్యోతి):
ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రిస్మస్ ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. క్రీస్తు చూపిన మార్గంలో పయనించాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు.అందరూ సంతోషంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారికంగా క్రిస్మస్ పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని,ప్రజల ఆకాంక్ష మేరకే రాష్ట్రంలో ప్రజా పాలన

కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తుందని తెలిపారు.అనంతరం పాస్టర్.... ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే తదితరులు క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి విందులో పాల్గొన్న క్రిస్టియన్ సోదరులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, జెడ్పి సీఈవో అప్పారావు,తాహసిల్దార్ పి .దయానంద్, ఎంపీడీవో శేషు కుమార్, తో పాటు ఎనిమిది మండలాల తాహసిల్దార్ లు, ఎంపీడీవో లు, సింగిల్ విండో చైర్మన్లు,తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ చాగంటి అనసూయ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్, వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,పట్టణ అధ్యక్షుడు ఉప్పల రాంబాబు యాదవ్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,ఫాస్టర్ల చైర్మన్ స్వామి దాస్ యాదవ్, గౌరవాధ్యక్షులు డానియల్, అధ్యక్షుడు పరంజ్యోతి, ఉపాధ్యక్షులు శ్రీ మోన్, కార్యదర్శి సుధీర్, తో పాటు పలు మండలాల పాస్టర్లు వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మనిషికి రెండు కనులు ఏ విధంగా సమానమో... అన్ని కూడా మతాలు నాకు సమానమే: షేక్ దస్తగిరి

తుంగతుర్తి, డిసెంబర్ 23, (ప్రజాజ్యోతి):
మనిషికి ఏ విధంగా రెండు కనులు సమానమో.. అన్ని మతాలు కూడా తనకు సమానమేనని నిరూపించాడు తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు దస్తగిరి. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రామాలయంలో సీనియర్ జర్నలిస్ట్ షేక్ దస్తగిరి సర్వ మతాలు సమానమె అనే అభిప్రాయంతో హిందువుల పవిత్ర గ్రంథమైన శ్రీ భగవద్గీత పుస్తకాలను ప్రధాన అర్చకులు కాటూరి రామా చార్యులు కు అందజేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా

దస్తగిరి మాట్లాడుతూ... మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం అన్ని మతాల వారి ఆదరణను పొందాలని ఆయన స్ఫూర్తితో నేను కూడా ముందుకు వెళ్లాలనుకుంటున్నాను అని తెలిపారు. అన్ని మతాల వికసించాలి అని, ప్రతి భగవంతుని వైభవం అన్ని భాషలలోనూ లిఖించబడాలని అని తెలిపారు. వివిధ మతాల మధ్య భేదాలను గౌరవించుకుంటూ ముందుకు వెళుతూ ఐక్యత అనే జ్యోతిని ఆరిపోనియ్యవద్దని కోరారు. ఈ సందర్భంగా దస్తగిరిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద బోయిన అజయ్, పూసపెల్లి శ్రీనివాస్, చేకూరి నాగరాజు, గుజ్జ నరేందర్, నారాయణదాసు నాగరాజు, అండెం మహేష్ తో పాటు పలువురు స్వాములు అభినందించారు.

జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక

హాలియా,డిసెంబర్23(ప్రజా జ్యోతి) : ఈనెల 26 నుండి 29 వ తేదీ వరకు చత్తీస్

ఘడ్ రాష్ట్రంలోని కోర్బా జిల్లాలో జరగబోయే జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు తెలంగాణ జట్టుకు హాలియా పట్టణంలోని టైం స్కూల్ విద్యార్థిని సంయుక్త ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి తెలిపారు.నవంబర్ నెలలో అదిలాబాద్ జిల్లా నిర్మల్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి కావడం గమనార్హం.ఈ సందర్భంగా డైరెక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో చక్కని ప్రతిభ కనబరిచి రాణించి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని పాఠశాల డైరెక్టర్ లు మందా నరేందర్ రెడ్డి,నులక రవీందర్ రెడ్డి, పి ఈ టి లు,ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు వరి కొయ్యలు కాల్చడం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం

మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు.

మునగాల డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):
ప్రతి మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు జరిగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా నేడు రైతులకు వరి కొయ్యలు కాల్చడం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మునగాల మండల రైతు వేదికలో నిర్వహిస్తున్నట్లు మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగరాజు తెలిపారు. కావున మండలంలోని ఆసక్తి గల రైతులు హాజరుకావాలని కోరారు.



సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి

జిల్లాలో మాత, శిశు మరణాలు సంభవించకుండా చూసుకోవాలి
గర్భిణీ స్త్రీలకు నెలవారి క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలి
నవజాత శిశు కేసులను నిలోఫర్ కి పంపించే సమయంలో ఆలస్యం కాకుండా చూసుకోవాలి
కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
పెండింగ్ లో ఉన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు ఎక్కువ దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి వీర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. జిల్లాలో మాత, శిశు మరణాలు సంభవించకుండా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు నెలవారి క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని, నవజాత శిశు కేసులను ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిలోఫర్ కి పంపించే సమయంలో ఆలస్యం కాకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇటీవల జిల్లాకు అదనాతన 108 అంబులెన్స్ లు మంజూరు చేసిందని వాటిని ఉ పయోగించుకోవాలని చెప్పారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో కవల పిల్లల ప్రసవాలు నిర్వహించవద్దని, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రులు, లేదా ఏరియా ఆసుపత్రులకు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డి సి హెచ్ ఎస్ మాతృ నాయక్ లకు సూచించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై ఆమె సమీక్షించారు. కాగా సోమవారం 83 మంది పిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించారు.ఈ సోమవారం సైతం వ్యక్తిగత అంశాలు,పెన్షన్లు భూమికి సంబంధించిన అంశాల పై ఎక్కువ ఫిర్యాదులు ఉన్నాయి. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరవీందర్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

తుది ఓటరు జాబితా ప్రచురించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి

తప్పులకు ఆస్కారం లేని జాబితాను రూపొందించాలి
సమావేశాలనన్నింటిని వెబ్ సైట్ లో ఉంచాలి
కార్డులలో ఒకరి ఫోటో బదులు ఇంకొకరి ఫోటో రాకుండా జాగ్రత్త పడాలి
నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు బాలమాయాదేవి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
1జనవరి 2025 ఆధారంగా తయారు చేస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు,రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ బి. బాలమాయాదేవి ఆదేశించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక ఓటరు జాబితా పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, తహసిల్దారులతో సమీక్షించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై నిర్వహించే సమావేశాలనన్నింటిని వెబ్ సైట్ లో ఉంచాలని చెప్పారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు చాలా ముఖ్యమని, కార్డులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని, కార్డులలో ఒకరి ఫోటో బదులు ఇంకొకరి ఫోటో రాకుండా జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశిస్తూ మాదిరి ఫోటో ఓటరు గుర్తింపు కార్డును పరిశీలించారు. ఓటరు జాబితా లో ఎలాంటి తప్పులు లేకుండా పోలింగ్ కేంద్రం వారిగా పరిశీలన చేయాలని, ముఖ్యంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 6 జనవరి 2025 న తుది ఓటరు జాబితా ప్రచురించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, వాటి పరిష్కారం తదిత అంశాలపై ఆమె సమీక్షించారు. పిడబ్ల్యుడి మార్కింగ్స్ జాగ్రత్తగా చేయాలని, అదేవిధంగా గత సంవత్సరం గుర్తించిన చనిపోయిన అన్ని కేసులను ఎన్నికల ప్రకటన వల్ల తొలగించలేకపోయామని అలాంటివి ఈ విడత పూర్తిగా తొలగించాలని అన్నారు. ఎక్కడైనా ఎక్కువ మొత్తంలో ఓటరు జాబితా సవరణ దరఖాస్తులు వచ్చినట్లయితే అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించాలని, చనిపోయిన కేసుల తొలగింపు పై మరింత దృష్టి సారించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ,తుది జాబితా తయారు లో భాగంగా పోలింగ్ కేంద్రాల వారిగా తనిఖీ చేస్తున్నామని, అలాగే ఓటరు జాబితాలో తొలగింపులు, మార్పులు, చేర్పులపై తనతో పాటు, డిఆర్ఓ సైతం పరిశీలన చేయడం జరుగుతున్నదని తెలిపారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితాపై

అభ్యంతరాల స్వీకరణ, ప్రత్యేక ప్రచార దినాల నిర్వహణ, తదితర అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందని ఆమె వెల్లడించారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 7 లక్షల 40971 మంది పురుష ఓటర్లు,7 లక్షల 61105 మంది మహిళ ఓటర్లు,127 మంది ట్రాన్స్ జెండర్లు, మొత్తం 15 లక్షల 2203 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల తయారీ తుది జాబితా తయారీకి సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆమె ఓటర్ జాబితా పరిశీలకు రాలికి వెల్లడించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, ఆర్డీవోలు ఎస్. రమణారెడ్డి, వై. అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సంబంధిత తహసిల్దార్లు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు హాస్టలలో తూ. చా తప్పక మెనూ అమలు చేయాలి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయదేవి
- బాలుర, బాలికల వసతి గృహాల ఆకస్మిక తనిఖీ
- డైనింగ్, స్టోర్ రూమ్ ,స్టాక్ రిజిస్టర్ల పరిశీలన
- విద్యార్థులు, మిస్ కమిటీ తో ముఖాముఖి
- విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచన

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని బీసీ సంక్షేమ హాస్టల్లో మెనూను

తు.చా తప్పకుండా అమలు చేయాలని,వసతి గృహాలు శుభ్రంగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బి. బాలమాయ దేవి సూచించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా నల్గొండ పట్టణంలోని బాలికల కళాశాల వసతి గృహాన్ని, బాలుర కళాశాల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదులను, డైనింగ్ ను, స్టోర్ రూమ్ లను ,స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ బిసి బాలికల వసతిగృహాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వంటగదిని విద్యార్థులకు భోజనం వండే బియ్యాన్ని తనిఖీ చేశారు. వంటగదిలోకి ఈగలు, పురుగులంటివి రాకుండా మెస్ ఏర్పాటు చేయాలని అన్నారు. కుకింగ్ ఏరియా, వాషింగ్ ఏరియా ను పరిశీలించారు.
విద్యార్థినిలతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉందని? బాగా వండుతున్నారా ?అని అడిగారు. సోమవారం వారికి ఇచ్చిన అల్పాహారం,మధ్యాహ్నం భోజనాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ ఇవ్వాలని, మరుగుదొడ్లు అన్ని శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెస్ కమిటీల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని బాగా కష్టపడి చదవాలన్నారు. అనంతరం ఆమె బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు.ఆక్కడ వంటగదిని తనిఖీ చేయడమే కాకుండా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. డిగ్రీలో ఎలాంటి కోర్సులు చేస్తున్నారని? మధ్యాహ్నం భోజనం ఏం తిన్నారని? ఉదయం అల్పాహారం ఏమిచ్చారని? అడిగి తెలుసుకున్నారు వంట పదార్థాలు, వంట సామాగ్రి వృధా చేయకూడదని, అవసరమైనంత మేర మాత్రమే వినియోగించాలని ఈ సందర్భంగా చెప్పారు. ఆదివారం అందరికీ సరిపోయిన విధంగా అల్పాహారం పెడుతున్నారా ? లేదా అని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ చెకప్ గురించి అడిగారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నజీమ్ అలీ, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాసులు, బిసి గురుకులాల ఆర్సిఓ, వసతి గృహాల అధికారులు ఉన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఎంపికైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను జనవరి 26 నాటికి స్వాధీన పరచాలి
లేదంటే ఫిబ్రవరి మొదటి వారంలో మేమే స్వాధీన పరుస్తాం
సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే స్వాధీనపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం

అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017లో నిర్మాణం చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మౌలిక సదుపాయాలు కల్పించకుండా శిథిలావస్థకు చేరాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదల ద్వారా దరఖాస్తులు స్వీకరించి పరిశీలించి అర్హుల జాబితా రూపొందించి అందులో నుండి వీడియో కెమెరాలలో లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. వారికి వెంటనే స్వాధీనపరచకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. కిరాయి ఇండ్లలో నివాసం ఉంటూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వీరికి ప్రభుత్వం వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఉన్న పేదవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూనే గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరకుండా పేదలకు స్వాధీనపరిచి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని అన్నారు. మౌలిక సదుపాయాల కు కావలసిన నిధులను కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 26 నాటికి లబ్ధిదారులకు స్వాధీరపరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఫిబ్రవరి మొదటి వారంలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు మేమే స్వాధీనం చేయిస్తామని హెచ్చరించారు.అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్ గా సీపీఎం పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ తో పాటు 19మంది తో కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
ధర్నా అనంతరం జరిగిన సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, దండంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, గుండాల నరేష్, ఊటుకూరు మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, గంజి నాగరాజు, మారగోని నగేష్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, లబ్ధిదారులు లతీఫ్, సుజాత, శ్రీనివాస్, జహంగీర్, గణేష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

వార్డు సమస్యలు పరిష్కరించాలి

దండంపల్లి సత్తయ్య

నల్గొండ, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)
నల్గొండ పట్టణంలోని 11వ వార్డులో సీసీ రోడ్డు వేసిన ప్రతిచోట డ్రైనేజీ నిర్మాణం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి సిపిఎం 11వ వార్డు శాఖ సమావేశం శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య ఇంట్లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతు విలీన ప్రాంతమైన ఈ వార్డు అభివృద్ధికి దూరంగా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో సిసి రోడ్ల నిర్మాణం చేయడం అభినందనీయమని అన్నారు. డ్రైనేజీ నిర్మాణం లేకుండా సిసి రోడ్లు వేయడం ద్వారా మురికి నీరు బయటకి పోకుండా ఇంటి ముందే నిలబడి దుర్గంధం వ్యాపిస్తూ ప్రజలు అనారోగ్యాల గురవుతున్నారని అన్నారు. సి సి రోడ్డు వేసిన ప్రతిచోట డ్రైనేజీ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ గృహకల్ప నుండి మామిళ్ల గూడెం, కతాల గూడెం స్మశాన

వాటిక మీదుగా సాగర్ రోడ్డు వరకు డబుల్ సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేయాలని, అర్బన్ కాలనీ గ్రౌండ్ కు ప్రహరీ గోడ నిర్మించి వాకింగ్ ట్రాకర్, ఓపెన్ జిమ్, క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలని , పిహెచసి సబ్ సెంటర్ కు డాక్టర్, అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు. ఖాతాల గూడెం స్మశాన వాటికకు ప్రహరీ గోడ, స్మశాన దిమ్మెలు , వాటరు, బాత్రూములు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని 11వ వార్డులో ఎక్కువమంది ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ఇండ్లు మరియు గ్రామకంఠం సంబంధించిన ఇల్లు కాబట్టి ఇంటి పన్ను డిమాండ్ నోటీసు హెూల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ అని మున్సిపాలిటీ వారు ఇంటి యజమాని పేరు లేకుండా చేయడం సరికాదని, వెంటనే ఇంటి యజమాని పేరుతో ఇంటి పన్ను డిమాండ్ నోటీసు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.గుండ్లపల్లి ఎక్స్ రోడ్ సంతోష్ నగర్ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం డ్రైనేజీ చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణ చేయడం కోసం వార్డుకు మున్సిపల్ కార్మికుల సంఖ్య పెంచాలని పొదుపు సంఘాల మహిళలకు మహిళ సమాఖ్య భవనం నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, శాఖ సభ్యులు పల్లె నగేష్, దండెంపల్లి మారయ్య, యాదయ్య, పెరిక కృష్ణ పామనగుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్లను సకాలంలో పంపిణీ చేయాలని డిమాండ్

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్గొండ జిల్లా ఇంచార్జ్ కుర్ర గోపి యాదవ్

గరడేపల్లి,డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):
రాష్ట్రంలో చేయూత పింఛన్లను సకాలంలో పంపిణీ చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్గొండ జిల్లా ఇంచార్జ్ కుర్ర గోపి యాదవ్ డిమాండ్

చేశారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పింఛన్లు సకాలంలో రాక వృద్ధులు,వితంతువులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ దారుల ఇబ్బందులను గుర్తించి సకాలంలో పింఛన్లు పంపిణీ చేయాలని లేకుంటే తమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు.అలాగే వికలాంగులకు ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన విధంగా పెంచుతామన్న 6000 రూపాయలు పింఛన్లను వెంటనే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి,మండల నాయకులు నల్గొండ నరసింహులు,శివ,శశి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

*అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాజ్యోతి నిజామాబాద్బ్యూరో:నిజామాబాద్, డిసెంబర్ 23 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 149 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

సీఎం కప్ జిల్లా బేస్ బాల్ మహిళల జట్టును అభినందించిన కలెక్టర్

ప్రజాజ్యోతి,నిజామాబాద్బ్యూరో: ఈనెల 18 నుండి 21 వరకు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో జరిగిన సీఎం కప్-2024 జిల్లా బేస్ బాల్ జట్టు ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా జిల్లా జట్టును జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ ముత్తన్న, జిల్లా బేస్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ కుమార్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, సంయుక్త కార్యదర్శి మర్కంటి సుజాత, సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి ప్రిన్సిపల్ పి నళిని, సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల జిల్లా స్పోర్ట్ కోఆర్డినేటర్ నీరజ రెడ్డి, జిల్లా కోచ్ లు మౌనిక, హెచ్ అనికేత్ శ్రీలత ,అంజలి పాల్గొన్నారు.

వాయుసేనలో అగ్నివీర్ వాయు పోస్టుల కోసం ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి

* కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, డిసెంబర్ 23 : భారత వాయు సేన (ఇండియన్ ఎయిర్ ఫోర్స్)లో అగ్నివీర్ వాయు పోస్టుల నియామకం కోసం నోటిఫికేషన్ జారీ చేశారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. అర్హులైన యువతీ, యువకులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అగ్నివీర్ వాయు పోస్టుల భర్తీ కోసం భారత వాయు సేన అర్హులైన అవివాహిత స్త్రీ, పురుష అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండి, 2005 జనవరి 01 నుండి 2008 జూలై 01వ తేదీ మధ్యన జన్మించి ఉండాలన్నారు. అర్హులైన వారు 2025 జనవరి 07 నుండి జనవరి 27 వ తేదీ లోపు https://agnipathvayu.cdac.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి 2025 మార్చ్ 22 నుండి ఆన్లైన్ ఎగ్జామ్స్ నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాకు చెందిన అర్హులైన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్లో క్రిస్మస్ వేడుకలు

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, డిసెంబర్ 23 : తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, క్రిస్మస్ కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి సందేశాన్ని అందించే ఈ క్రిస్మస్ వేడుకను క్రైస్తవులు అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ వేడుకల్లో రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, టీఎన్జీఓ ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

* సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసిన, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
* దోమకొండ మండలంలో సర్వే వేగంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి); ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తదితర సమస్యలపై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను ఆయా శాఖాధికారులు సాధ్యా సాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భారీగా (84) అర్జీలు ప్రజావాణిలో రావడం జరిగాయని తెలిపారు. అర్జీ దారు దరఖాస్తు పై తీసుకున్న చర్యల గురించి దరఖాస్తు దారునికి తెలియపరచాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను వేగవంతం చేయాలని, ఎంపీడీఓ లు సూపర్ చెక్ చేయాలని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ ప్రాంతంలో సర్వే పనులు మందకొడిగా సాగుతున్నాయని, సర్వే ను వేగవంతం చేయాలని, దోమకొండ మండలంలో సర్వే వేగంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.. క్షేత్ర స్థాయిలో సర్వేయర్స్ విధులు నిర్వహించాలని అన్నారు.అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ లో కలెక్టర్ మాట్లాడుతూ, టీ ప్రైడ్ క్రింద షెడ్యూల్ కులాల నలుగురికీ రు. 11,99,333/- లు, ఏడుగురు షెడ్యూల్ తెగల వారికి రూ. 21,58,351/- లు , ఒక ఫిజికల్లి హండిక్యాప్డ్ నకు రు. 3,31,211/- లు పెట్టుబడి రాయితీ మంజూరుకు ఆమోదించనైనదని తెలిపారు..ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే సినీ పరిశ్రమ అభివృద్ధి

అందరూ బాగుండాలన్నదే మా విధానం
థియేటర్ ఘటనలో వివరాలు వెల్లడిరచిన సిఎం
ఎవరో రాసిన స్క్రిప్టు చదివిన అల్లు అర్జున్
సినీ పరిశ్రమపై కాంగ్రెస్‌కు వ్యతిరేకత ఉండదు
ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్23(ఆర్ఎన్ఎ): సినీ పరిశ్రమ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని ఆ పార్టీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందరూ బాగుండాలనే కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారని చెప్పారు. ఈ మేరకు గాంధీ భవన్‌లో నిర్వహించిన వూడియా సమావేశంలో కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. 'సినీ పరిశ్రమపై అవగాహన లేని వ్యక్తికి ఛైర్మన్ పదవి ఇస్తే సమస్యలు పరిష్కారం కావేమోనని ఆలోచించి.. పరిశ్రమకు చెందిన ఒక కీలకమైన వ్యక్తికి ఇచ్చాం. దిల్ రాజు అనే వ్యక్తి ఇవాళ ఒక బ్రాండ్ మార్క్ లాంటివారు. ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులు ఎంతో మంది ఉన్నారు. అంజయ్య ప్రభుత్వ హయాంలో సినీ ఇండస్ట్రీని హైదరాబాద్ తీసుకొచ్చే క్రమంలో ఫిల్మ్ నగర్‌లో స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. పద్మాలయ, రామానాయుడు స్టూడియోస్‌కు కూడా ప్రభుత్వం తరఫున స్థలాన్ని కేటాయించాం. ప్రొడ్యూసర్ నుంచి మొదలు పెడితే కింది స్థాయి కార్మికుడి వరకు బాగుండాలని కోరుకునే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. నటుడు అల్లు అర్జున్‌పై కేసు ఎందుకు పెట్టాల్సి వచ్చిందనే విషయాన్ని పోలీసులు స్పష్టంగా చెప్పారు. ఇది కేవలం బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే జరిగిందని క్లాంటీగా విజువల్స్‌తో పోలీసులు వివరించారు. జైలు నుంచి బయటికొచ్చాక అల్లు అర్జున్ చట్టానికి కట్టుబడి ఉంటానని బాధ్యతాయుతమైన పౌరుడిగా మాట్లాడారు. ఈ ఘటనలో ఎవరినీ బాధ్యులను చేయడం లేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. వాస్తవాలను ప్రజలకు చెప్పే ప్రయత్నం చేశారు. థియేటర్ యాజమాన్యం అనుమతి కోసం దరఖాస్తు చేయడం వాస్తవం.. కానీ అనుమతి ఇచ్చారని చెప్పడం అవాస్తవం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన రోజే.. అల్లు అర్జున్ వూడియాతో మాట్లాడారు. ఒక కుటుంబంలో మహిళ చనిపోయింది.. మరో బాలుడు చికిత్స తీసుకుంటున్నాడు. ఇలాంటి ఘటనలు జరిగితే భవిష్యత్తులో బెనిఫిట్ షోలు ఇతరత్రా రాయితీలకు సంబంధించిన అనుమతులు ఇవ్వబోమని సీఎం తేల్చి చెప్పారు. సామాన్యులకు ఇబ్బంది కలిగే పరిస్థితి వచ్చినప్పుడు ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని సీఎం చెప్పారని ఎంపి అన్నారు. అల్లు అర్జున్ కూడా వూడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సినీపరిశ్రమను ఉద్దేశించి మాట్లాడిన విషయాలపై వివరణ ఇస్తూ సినీ పరిశ్రమకు వివరణ ఇవ్వాల్సింది. అలా కాకుండా.. తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోయింది.. బాలుడు చికిత్స తీసుకుంటున్నాడు.. అనే విషయాలు మరుసటి రోజు వరకు తెలియదని వూడియా ముందు చెప్పారు. తనపై ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. ఏమాత్రం అవగాహన లేకుండా ఎవరో స్క్రిప్ట్ ఇస్తే చదివారని మండిపడ్డారు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని అల్లు అర్జున్ చెప్పి ఉంటే రీల్ స్టార్ నుంచి రియల్ స్టార్ అయ్యే వారని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హీరో అల్లు అర్జున్‌తోపాటు టాలీవుడ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం లేదన్నారు. అయినా అల్లు అర్జున్, సినిమా ఇండస్ట్రీతో తమకు వైరం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే ఇలా జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమా హాల్‌కు హీరో, హీరోయిన్ రావడానికి పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదన్నారు. సామాన్యులకు ఇబ్బంది ఎదురవుతోందనే స్పెషల్ షోలు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. హ్యూమిలేట్ చేస్తున్నారంటూ అల్లు అర్జున్ చెప్పడం తప్పు అని పేర్కొన్నారు. అల్లు అర్జున్ నివాసంపై ఎవరో దాడి చేశారని.. కానీ ఆ పని కాంగ్రెస్ పార్టీ నేతలు చేశారనే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దాడి చేసిన వ్యక్తులు బీఆర్ఎస్ కండువాతో కేటీఆర్ తో ఫోటోలు దిగారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి ఒక్క రూపాయి అయినా చనిపోయిన కుటుంబానికి ఇప్పించారా? అంటూ తెలుగు రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలు బండి సంజయ్, పురందేశ్వరిలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనలో మహిళా చనిపోతే నాయకురాలైన పురందేశ్వరి కనీసం బాధితురాలి కోసం స్పందించలేదన్నారు. తాము ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు దిగమని ఎంపీ స్పష్టం చేశారు. అయితే ఇమేజ్ పెంచుకోవడానికే కొందరు అల్లు అర్జున్ అంశంపై మాట్లాడుతున్నారంటూ ఆయన కుండబద్దలు కొట్టారు. బీజేపీ హాయాంలో అనేక చోట్ల తొక్కిసలాటలు జరిగాయని ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.

సంధ్యా థియేటర్ ఘటన పోలీసుల వైఫల్యం

అల్లు అర్జున్‌పై ప్రభుత్వం కక్షసాధింపు
వూడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్23(ఆర్ఎన్ఎ): అల్లు అర్జున్ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మరోసారి స్పందించారు. బీజేపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం కిషన్‌రెడ్డి మాట్లాడారు.ఈ ఘటనలో పోలీసుల వైఫల్యమే ఉందని అన్నారు.ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు సినిమా లకు ఏం సంబంధమని నిలదీశారు. ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలని అన్నారు. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి బన్నిని విడుదల చేశారు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదని అన్నారు. రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని విమర్శలు చేశారు. ఈ ఏడాదిలో బీజేపీ చాలా సవాళ్లను ఎదుర్కొందని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రజల మనోభిష్టం మేరకు పనిచేస్తామని తెలిపారు. తమ ముందు ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని ఎవరు అనరని.. బీజేపీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీను ఓడిరచడమని తెలిపారు. కాంగ్రెస్‌కు తాము ఎప్పుడు వ్యతిరేకమేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తున్నామంటూ బీజేపీపై ఎవరు మాట్లాడిన తెలివి తక్కువ తనమే అవుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వ్యాఖ్యలు

* 70 గంటల పనిదినాలపై కొనసాగుతున్న చర్చ
* విభేదించిన ఎంపి కార్తీ చిదంబరం

న్యూఢిల్లీ,డిసెంబర్23(ఆర్ఎన్ఎ): అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటలు చొప్పున పని చేయాలంటూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలపై చర్చ కొనసాగుతూనే ఉంది. తాజాగా ఆయన అభిప్రాయాన్ని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం విభేదించారు. సుదీర్ఘంగా పని చేయాలని చెప్పడం అర్థరహితం అని, ముందు సమర్థతపై దృష్టిపెట్టాలని కౌంటర్ ఇచ్చారు. '70 పని గంటల విధానాన్ని సమర్థిస్తూ నారాయణమూర్తి గత కొంతకాలంగా వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఓ కార్యక్రమంలో ఆయన మరోసారి ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'భారత్ వారానికి ఆరు పనిదినాల నుంచి ఐదు రోజుల పనికి మారడంపై నేను తీవ్ర అసంతృప్తిగా ఉన్నా. వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై నాకు నమ్మకం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో భారతీయులు విశ్రాంతి తీసుకోవడం కాదు త్యాగాలు చేయాలి. నేను ప్రతిరోజూ ఉదయం 6.30 గంటలకే ఆఫీసుకు వెళ్లి.. రాత్రి 8.40 గంటలకు బయటికొస్తా. వారానికి ఆరున్నర రోజులు పనిచేస్తా' అని వ్యాఖ్యానించారు. దీనిపై కార్తీ చిదంబరం స్పందిస్తూ.. నారాయణమూర్తి అభిప్రాయంపై విమర్శలు గుప్పించారు. 'సుదీర్ఘంగా పనిచేయడం అనేది అర్థరహితం. దానికి బదులుగా సమర్థతపై దృష్టిపెట్టాలి. అసమర్థమైన, నాసిరకం మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను ఎదుర్కొంటూ మన రోజువారీ జీవితం ఒక పోరాటంలా సాగుతోంది. మంచి సామాజిక క్రమం, సామరస్య పరిస్థితుల కోసం వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ అనేది చాలా ముఖ్యం. వాస్తవానికి మనం వారానికి 4 రోజుల పని విధానానికి మారాలి. సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల కల్లా పని ముగియాలి' అని కాంగ్రెస్ ఎంపీ వివరించారు.ఆ మధ్య ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన 'ది రికార్డ్' అనే పాడ్‌కాస్ట్ తొలి ఎపిసోడ్‌లో మాట్లాడిన నారాయణమూర్తి.. ప్రపంచదేశాలతో పోలిస్తే భారత్‌లో ఉత్పాదకత తక్కువని అన్నారు. అందుకే దేశ యువత మరిన్ని గంటలు అధికంగా శ్రమించాలన్నారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత జపాన్, జర్మనీ వంటి దేశాలు ఎలా గైతే కష్టపడ్డాయో.. మనమూ అలాగే శ్రమించాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడాలంటే భారత్‌లోని యువత వారానికి 70 గంటల పాటు పని చేయాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి. కొందరు ఉద్యోగ జీవితంలో ఉండే ఇబ్బందులను లేవనెత్తగా.. మరికొందరు బాస్‌లు మాత్రం నారాయణమూర్తి అభిప్రాయాన్ని స్వాగతించారు.

సందేశాత్మక చిత్రాలకు చోటేది

జెభీమ్ లాంటి సినిమాలకు అవార్డులేవీ
స్మగ్లర్ లాంటి పుష్ప సినిమాకలు అవార్డులా
మంత్రి సీతక్క ఆవేదన

ములుగు,డిసెంబర్23(ఆర్ఎన్ఎ): అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు చేశారు. జె బీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సాహాకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్‌స్టేషన్ కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తం చేశారు. అయితే సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు. రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహారాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికిపోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతాలు, కులాలు ముఖ్యం కాదని.. మనిషికి ఉండవలసింది మానవత్వమని సీతక్క స్పష్టం చేశారు. మానవత్వం ఉన్న సినిమాలకు ప్రోత్సాహం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె సూచించారు. చంకలో బిడ్డ పెట్టుకుని ఒక పేద మహిళపై హక్కులు కోసం పోరాడిన జె బీమ్ సినిమాకు అవార్డు సైతం రాలేదన్నారు. అయితే సినిమాలను మాత్రం తాము గౌరవిస్తామని చెప్పారు.

కామారెడ్డి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా కొమిరెడ్డి పెద్ద నారాయణ ఏకగ్రీవ ఎన్నిక

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 23 ప్రజా జ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం, కామారెడ్డి మండల మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఎక గ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు పటేల్ తెలిపారు. అధ్యక్షులుగా కోమిరెడ్డి పెద్ద నారాయణ పటేల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఉపాధ్యక్షులుగా. ఉప్పులపు నవీన్ పటేల్,ఉపాధ్యక్షలు. మామిండ్ల శేఖర్ పటేల్, ప్రధాన కార్యదర్శి. నీలం వెంకటి పటేల్ ,జాయింట్ సెక్రెటరీ మదాం పెంటయ్య పటేల్,జాయింట్ సెక్రటరి కూర బాలరాజు పటేల్ ,కోశాధికారి. బత్తుల రవి కుమార్ పటేల్, లనుఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆకుల శ్రీనివాస్ రావు పటేల్ ప్రకటించారు. అనంతరం నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. కామారెడ్డి మండల మున్నూరు కాపు కో అర్డ్ నేటర్ గా గడ్డమిడి నరేష్ ను నియమించారు. సందర్భంగా ఆకుల శ్రీనివాస్ రావు పటేల్ మాట్లాడుతూ, మున్నూరు కాపు బలోపేతానికి జిల్లాలోని 25 మండలాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని, జిల్లాలో పార్టీలకతీతంగా మున్నూరు కాపు సంఘం కమిటీలు ఉంటాయన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే త్వరగతిన పూర్తి చేయాలి

* ఎంపీడీఓ ప్రభాకర్ చారి

నాగిరెడ్డిపేట్, డిసెంబర్23(ప్రజాజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే 50 శాతం వరకు పూర్తయిందని ఆయా గ్రామ పంచాయతీల్లో సర్వేను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.అలాగే ఆయా గ్రామ పంచాయతీలలో ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలని వసూలు చేసిన పన్నులతో గ్రామపంచాయతీ ట్రాక్టర్ బకాయిలు కట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

రామారెడ్డి డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ముదిరాజ్ కల్యాణ మండపంలో మంగలి రాంచంద్రం కుమారుడి వివాహ వేడుకలో మాజీ ప్రభుత్వ విప్,మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు,మండల సీనియర్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దోమకొండ విద్యార్థిని మృతి

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి): హైదరాబా దులో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దోమకొండ మండల కేంద్రంకు చెందిన ఐరేణి శివాని (21)మృతి చెందింది . మృతురాలు శివాని హైదరాబాదులోని గచ్చిబౌలి లో సిబిఐటి కాలేజీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతుంది. అదివారం నిజాంసాగర్ లో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరై తిరిగి హైదరాబాద్ బస్సులో వెళ్లగా అక్కడినుండి తన పూర్వ విద్యార్థి బైక్ పై గచ్చిబౌలికి వెళుతుండగా వెనుక నుంచి అతివేగంగా వచ్చిన కారు వీరి బైకును ఢీకొట్టింది. దీంతో శివాని తలకు గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందింది. బైక్ నడుపుతున్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే శివాని మృద్దేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. శివాని స్వగ్రామం దోమకొండ మండల కేంద్రం. దోమకొండ మాజీ సర్పంచ్ ఐరన్ నర్

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

జహీరాబాద్, డిసెంబర్ 23(ప్రజా జ్యోతి న్యూస్) జిల్లా పరిషత్ హై స్కూల్ రామచంద్రపురంలో శ్రీరామనుజన్ గణిత శాస్త్రవేత్త పుట్టిన రోజు పురస్కరించి జాతీయ గణిత దినోత్సవం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా పి పి రాథోడ్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యతో పాటు నిత్యజీవియన్ అవసరంలో గణిత చాలా గొప్పది దీనిలో గుణాత్మక సామర్థ్యాలు పెంచడానికి కృషి చేయాలని కోరారు. తర్వాత ఉపాధ్యాయులు ఎన్ సౌభాగ్య, వి మూర్తి, శ్యామల, సుధారాణి, కరుణ సిరి, మహమ్మద్ ఘాజీ అమీర్, ప్రసంగించారు. విద్యార్థులు ద్వారా రంగోలి మరియు మ్యాథ్స్ ఎగ్జిబిషన్ వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. గతంలో జిల్లా స్థాయిలో గణిత టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన సయ్యదా హానియ కు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, షేక్ పసియోద్ద, మోహన్, బి కిషోర్, హసీబే ఉద్దీన్ వికర్, గాల్ రెడ్డి, మాధవి, నజమా మెహర్, సి నరేందర్, నాదిరా అంజుమ్, శశికళ, హాజరబిగం, ఎం వసంత్, శ్రీలత, పి రజిత, సమావేశ విధులు నిర్వహించారు.

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం

జహీరాబాద్, డిసెంబర్ 23(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ ఝరసంగం మండల కేంద్రంలో గోపన్ పల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జాతర మహోత్సవంలో చిన్న పెద్ద మహిళలు చుట్టుపక్కన గ్రామస్తులు భార్య తరలివచ్చి జాతర మా సంలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకుంటారు. ఈ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, మోగుడం పల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజి సర్పంచ్ సీతారాం రెడ్డి, మన్నపూర్ మాజి సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, యువ నాయకులు చిన్న రెడ్డి, గ్రామస్థులు లింగన్న, లక్ష్మిన్న, మాణిక్ రెడ్డి, అంజన్న, సత్యం, నర్సింలు, శివరాం, గోపాల్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గొరక్ నాథ్, శ్రీనివాస్ రెడ్డి, అంజి రెడ్డి, రాజు, గోవింద్, సురేష్,సుభాష్ రెడ్డి, యదుల్,కృష్ణ, పాండయ్య, గోపాల్ రెడ్డి, శ్రీశైలం, శివ రావు, చందర్, రమ్మన్న, సంగన్న తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థుల ఘనవిజయం

దుబ్బాక,ప్రజా జ్యోతి యువర్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ ఫౌండర్ కరాటే మాస్టర్ శ్రీకాంత్ ని శాలువాతో ఛాంపియన్షిప్ కప్పుతో అభినందించారు. జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు రెండు బంగారు రెండు వెండి పథకాలు సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు, అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. డైనమిక్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆదివారం మేడ్చల్ లక్ష్మి ఫంక్షన్ హాల్లో జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లచ్చ పేట మోడల్ స్కూల్ మేఘన గోల్డ్ మెడల్ , శర్వాణి సిల్వర్ మెడల్, గాయత్రి వివేకానంద విద్యాలయం నిశాల్ సిల్వర్ మెడల్, మాస్టర్ మైండ్ స్కూల్ హర్షవర్ధన్ గోల్డ్ మెడల్ సాధించారు. బంగారు వెండి పతకాలు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ నీ డైనమిక్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారు అభినందించారు. ఆర్ఎస్ఎస్ కాయ్ వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్, సురేందర్, అభినందించారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

*** రైతు వేషాధనలో విద్యార్థుల సందడి**

రాయపోల్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి: రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అందరూ రైతులుగా అలంకరించి కొన్ని రైతు యొక్క ఆవశ్యకతను ఏ విధంగా ఉండాలి అని తెలుసుకోవడం జరిగింది. సోమవారం జాతీయ రైతు దినోత్సవ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి పాల్గొని రైతు దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. రైతులేనిదే రాజ్యంలేదని, ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలే అందరికి ఆహారంగా వస్తున్నాయని, దేశానికి రైతు వెన్నుముఖ అని పేర్కొన్నారు. దేశంలో రైతు యొక్క ప్రాముఖ్యతను తెలియపరిచేందుకు ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థుల ద్వారా తెలియజేయడం ఎంతో మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయులు వంశీ కృష్ణ మల్లికార్జున స్రవంతి మంజుల శృతి గ్రామస్తులు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

నాలుగు గుంజల పందిరే పక్కా ఇల్లు

- చుట్టూ పాత చీరలే దిక్కు
- చలికి వణుకుతూ జీవనం
- ఓ నిరుపేద కుటుంబం పరిస్థితి
- సహాయం కోసం ఎదురుచూపులు

జగదేవపూర్:డిసెంబర్23(ప్రజాజ్యోతి) రెక్కాడితే కానీ పూట గడవని పరిస్థితి ఆ కుటుంబానిది..తల దాచుకోవడానికి నాలుగు గుంజల పందిరే దిక్కు..చుట్టు పాత చీరలే గోడలు..చలికి వణుకుతూ ఎండకు ఎండుతూ జీవనం సాగిస్తున్నారు ఓ నిరుపేద కుటుంబం. జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామానికి మన్నె శ్రీనివాస్, జ్యోతి దంపతులు. గత పదహారు ఏళ్ల క్రితం శ్రీనివాస్ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అనాథ జ్యోతిని పెళ్లి చేసుకున్నాడు. అప్పటి స్వగ్రామంలో ఉంటూ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తమకు ఎలాంటి ఆధారం లేకపోవడంతో చిన్నపాటి గుడిసె వేసుకుని బతుకుబండిని లాగిస్తున్నారు. వీరికి కూతురు ఉండగా ప్రస్తుతం పదో తరగతి చదువుతుంది. కాగా గత నాలుగేళ్ల క్రితం నుండి జ్యోతి మూర్ఛ వ్యాధితో బాధపడుతుంది. ప్రభుత్వం హాస్పిటల్ లో వైద్యం చేసుకుంటూ మందులు వాడుతుంది. కాగా ఆరు నెలల నుంచి మరింత అనారోగ్యంతో బాధపడుతూ మంచానికి పరిమితం అయింది. భార్య అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబ పోషణ భర్త శ్రీనివాస్ కు భారంగా మారింది. కాగా గత రెండు నెలల క్రితం ఉన్న గుడిసే వానకు తడిచి కూలిపోయింది. ఉన్న గుడిసె కూలిపోవడంతో చేతిలో చిల్లి గవ్వ లేకపోవడం వల్ల నాలుగు గుంజలను వేసుకుని చుట్టూ పాత చీరలను కట్టుకుని చలికి వణుకుతూ జీవనం సాగిస్తున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో ఆపన్నహస్తం ఎదురుచూస్తున్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఉండేందుకు గూడు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

- * సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం
- * గతంలో ఎన్నడు లేని విధంగా చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులు ఆధురనీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు
- * అన్ని మతాల సారాంశం మానవసేవయే మాధవ సేవ
- * క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు
- * మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్-23, మెదక్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో మాయ గార్డెన్ లో నిర్వహించిన క్రిస్టమస్ సెలబ్రేషన్స్-2024 వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, మైనార్టీ సంక్షేమ అధికారి జామలా నాయక్, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు పాల్గొనగా ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ క్రీస్తు సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం అన్నారు.గత పాలకులు 10 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే 30 కోట్లతో మెదక్ చర్చిని అభివృద్ధి చేసినట్లుగా వివరించారు.గత పాలకులు మెదక్ జిల్లా అభివృద్ధికి కన్నెత్తి కూడా చూడలేదని, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచామన్నారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మెదక్ జిల్లాకు వస్తున్నట్లుగా వివరించారు.వినయం, కరుణను ఆచరాత్మకంగా చూపించిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. ఏసుక్రీస్తు మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు.ఈ సందర్భంగా క్రిస్టమస్ విందులో శాసనసభ్యులు , ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

బాగారెడ్డి స్టేడియం నిర్మాణమును ఎక్స్ టెన్షన్ చెయ్యాలి

*** సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు డిమాండ్**

జహీరాబాద్, డిసెంబర్23(ప్రజాజ్యోతిన్యూస్) పట్టణములోని బాగారెడ్డి స్టేడియం నిర్మించి సుమారుగా 40 సంవత్సరాలు అవుతుందని సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు అన్నారు. పట్టణములో ఎన్నో ప్రోగ్రాములు జరుగుతున్నాయి. రాష్ట్ర స్థాయి కిర్ కేట్ మ్యాచ్ లు మరయూ కబడి పోటీలు గాని కుస్తీపోటీలు ప్రభుత్వ పరంగా నిర్వహించే ప్రోగ్రాములు, స్కూల్ పిల్లల ఆటలపోటీలు నిర్వహిస్తారు. అ ట్టిగ్రౌండ్ లో అటలు వీక్షించడానికి వేల మంది తెలంగాణ మరయూ కర్ణాటక మహారాష్ట్రల నుండి వస్తుంటారు. అక్కడ ఉన్న కొద్దిపాటు స్థలంలో వచ్చిన జనానికి స్థలం సరిపోక పోవడంతో గ్రౌండ్ చుట్టూ గంటల తరబడి నిల్చోని అట్టి ప్రోగ్రాంలను చూస్తుంటారు. మరి ఎన్నో ప్రభుత్వాలు మారినా స్టేడియం మాత్రం అభివృదికి నోచుకోలేదని ఆయన అన్నారు.ఎంతో మంది పెద్దపెద్ద నాయకులు మినీస్టార్లు, ఎంపీలు, ఎమ్మెలేలు, ఎమ్మెల్సీ, రాష్ట్ర అధికారులు, జిల్లా అదికారులు కూడా వస్తు పోతుంటారు. అక్కడే కూర్చుని అట్టలను తిలకిస్తారు కానీ రాజకీయ నాయకులు వారికి ఉన్న అధికార ఫండ్లో నుండి బడ్జట్ కేటాయించి స్టేడియం చుట్టూ నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదని ఆయన అన్నారు. ఉరికేనే స్టేడియంకు వచ్చి ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు యూవతకు కావలసిన సదుపాయాలు ఏమిటో తెలుసు కొన్ని వారికి ఉపయోగ పడేవిదంగా పనులు చేపట్టాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు గాని మరయూ రాష్ట్ర నాయకులు, జి ల్లా నాయకులు అధికారులు గాని యూవతకు స్వేచ్చనిచ్చి వారికి సంతోషాలను కల్పించి ఇవ్వలని అయన కోరడం జరిగిందని ఒక ప్రకటనలో డిమాండ్ తెలిపారు.

సినిమాలు యువతకు,సమాజానికి మంచి సందేశం ఇచ్చే విధంగా ఉండాలి

- •దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, ఐలాపురం కనకయ్య యాదవ్

దుబ్బాక,ప్రజాజ్యోతి: అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, ఐలాపురం కనకయ్య యాదవ్ మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీన విడుదలైన పుష్ప 2 సినిమా బెనిఫిట్ షో కు హీరో అల్లు అర్జున్, సంధ్యా థియేటర్ కు రోడ్ షో ద్వారా వచ్చి సినిమా చూసిన సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి చనిపోవడం దురదృష్టకరమని, వారి అబ్బాయి శ్రీతేజ్ ప్రాణాపాయ స్థితిలో ఉండడం బాధాకరమని అన్నారు. జరిగిన సంఘటనకు హీరో అల్లు అర్జున్ మానవత దృక్పథం తోటి మాట్లాడకపోగా తాను తెలుగువారి పరువును ఎక్కడికో తీసుకుపోయిన అని చెప్తున్నారు. అంటే అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప 2 లో ఎర్రచందనం దొంగగా నటించి యువతను, సమాజాన్ని చెడు మార్గం వైపు తీసుకపోయినా అని గొప్పగా చెప్పాలనుకుంటున్నారా అని తెలిపారు. జరిగిన సంఘటనకు బాధపడి ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆదుకోవాల్సిపోయి అల్లు అర్జున్ ఎవరో రాసిన స్క్రిప్టును చదువుతూ పోలీసుల పైన, ప్రభుత్వం పైన విమర్శలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. అల్లు అర్జున్ బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే అల్లు అర్జున్ బేషరతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, పోలీసులకు, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షులు పాతూరి భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ ఇప్ప మల్లయ్య, సింగిర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరి ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం

- * సంవత్సర కాలంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేశాం
- * భవిష్యత్తు 4 సంవత్సరాలలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం
- * క్రిస్టియన్ ల గౌరవం పెంచేలా త్వరలోనే భవన నిర్మాణం
- * 2 వేల సంవత్సరాలు దాటిన నిత్య నూతనంగా ఏసుప్రభు ప్రార్థనలు
- * క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ లోని లక్ష్మి గార్డెన్స్ లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్ప డింది అన్నారు. ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుందని భవిష్యత్ లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.హుస్నాబాద్ లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ గౌరవాన్ని పెంచేలా వారికి భవన నిర్మాణానికి స్థలం అప్పగించాలని ఆదేశించారు.మ త విశ్వాసం ఏసు ప్రభువు యొక్క ఆలోచన విధానం, ప్రేమ, ఆప్యాయతలు ముందుకు తీసుకుపోతున్నం అన్నారు.నిత్య నూతనంగా 2 వేల సంవత్సరాల క్రితం ఏసు ప్రభువు జన్మించినప్పటికి ఆయన ప్రార్థనలు, ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోతున్నాం అన్నారు.మానవీయ విలువలతో అందరూ కలిసి ఉండి ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ ఆప్యాయతలు ముందుకు పోవాలన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరూ బాగుండాలి, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నం అన్నారు.ఈకార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, నియోజకవర్గం లోని 7 మండలాల నుండి హాజరైన ఫాస్టర్లు, క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు బాగుంటేనే దేశం బాగుంటది

*** రైతు దినోత్సవం సందర్భంగా చిత్రం వేసిన రామకోటి రామరాజు**

రాయపోల్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు సబ్బుబిళ్ల మీద రైతు చిత్రాన్ని చిత్రించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ లోకాన్ని నడిపించే ప్రత్యక్ష ధైవము రైతన్న అన్నారు. దేశంలో స్వార్థం లేని మనిషిని అంటే రైతన్ననే, దేశానికి అన్నం పెడుతున్న రైతన్న కృషి మాటలో చెప్పలేనిది అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇంటి పన్నులు, నల్ల బిల్లులు జోరుగా వసూలు

చిన్నకోడూర్ ,డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటి పన్నులు కడితేనే ఇందిరమ్మ ఇంట్లో మంజూరు అవుతాయని ప్రజల నుండి ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని. గ్రామాలలో అధికారులతో సర్వే చేస్తున్నారు. దీనిని ఆసరా చేసుకున్న గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటి పన్ను కడితేనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతుందని ఇంటి పన్ను కట్టకుంటే మీకు ఇల్లు రాదని పేద ప్రజలకు మభ్య పెట్టి భయంత్రులకు గురి చేస్తున్నారు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రికార్డు తే కానీ డొక్కాడని మేము పొద్దస్తమానం కూలి నాలుగు పనిచేసుకొని 300 రూపాయలు సంపాదిస్తే జీవనం గడుస్తున్న తరుణంలో ఇంటి పన్నులు కట్టడం మూలికే నక్క పై దాటి పండు పడ్డ విధంగా మా బ్రతుకులు తయారయ్యాయని ఆయా గ్రామాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనిచేద్దాం అంటే కూలి దొరకడం లేదు నెల మొత్తం రోజులలో 15 రోజుల కూలికి పోతే ఇల్లు గడవడం కష్టంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఎంతో ఆసరా అవుతుందని పేద ప్రజలకు అండగా ప్రభుత్వం ఉంటుందని 10 సంవత్సరాల కాలంలో ప్రజలు సొంతింటి కలల నిజం చేసుకునే ఋణములో గ్రామపంచాయతీలు దీన్ని ఆసరాగా తీసుకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ప్రజాప్రతినిధులు అధికారులు బలవంతపు ఇంటి పన్నులు వసూలపై చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ఏసు ప్రభువు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దీవించాలి

*** సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలి**

సిద్ధిపేట ప్రజాజ్యోతి : మరో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఏసుప్రభు దీవెనలు మీ అందరి దీవెనలు అందించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ కోరారు. సిద్ధిపేటలోని సి.ఎస్.ఐ చర్చిలో ఆదివారం నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్తూ ఇమామ్ మాట్లాడుతూ పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో అన్యాయం జరిగినందుకే అన్ని వర్గాల వారు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో మీ పాత్ర కూడా ఎంతో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రైస్తవులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే క్రైస్తవుల అభివృద్ధి జరిగిందని అన్నారు. సంవత్సరంలో ఒకసారి వచ్చే క్రిస్మస్ పండుగను కుటుంబ సభ్యులు స్నేహితుల మధ్య సుఖ సంతోషాలతో ఆనందంగా గడుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్ సిద్దిపేట పట్టణ కార్యదర్శి గ్యదరి మధు. సిద్దిపేట పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం ఫయాజ్ నజ్జు ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ మండలంలోని జిల్లెలగడ్డ లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. డైట్ చార్జీలు పెంచిన తరువాత విద్యార్థులకు అందిస్తున్న మెనూ పాటించాలని,విద్యార్థులకునాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలలో బుష్ క్లియరెన్స్ చేయాలని అన్నారు. హాస్టల్ వాటర్ ప్లాంట్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు ట్యాంక్ లు శుద్ధి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల గ్రౌండ్ లో ఉపయోగపడే మొక్కలు నాటాలని మునగ, జామ, మామిడి కూరగాయలు తదితర మొక్కలు నాటాలని ప్రిన్సిపల్ కు ఆదేశించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

–కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే
–పండుగలు శాంతియుతంగా జరుపుకోవడమే ప్రభుత్వ లక్ష్యం
–తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

తాండూర్ డిసెంబర్ 23 ప్రజా : ప్రపంచవ్యాప్తంగా ఈనెల 25న జరుపుకునే ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. సోమవారం రోజు తాండూరు పట్టణం వైట్ ప్యాలెస్ నందు ప్రభుత్వం ద్వారా అధికారికంగా నిర్వహించిన సెమీ క్రిస్టమస్ వేడుకలకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ తాటికొండ స్వప్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం తాండూరు డిఎస్ కోట్రికా జనార్దన్, తాండూర్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ కిరణ్ రొనాల్డ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను అంగరంగా వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలకు సమాన అవకాశాలు కల్పించేలాగున ఈనెల 25న జరుపుకునే క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని నియోజకవర్గంలోని క్రైస్తవులందరినీ ఒకే చోట చేర్చే లాగున సెమీ క్రిస్మస్ వేడుకలు అదికారికంగా నిర్వహించే అవకాశం కల్పించడం శుభసూచికమన్నారు. ఏసు క్రీస్తు ప్రభువు జన్మదినాన్ని పురస్కరించుకొని ఎంతోమంది క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలతో జరుకునే క్రిష్టమస్ పండగను అందరి సహకారంతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు తహసిల్దార్ తారసింగ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,సీనియర్ నాయకుడు పురుషోత్తం రావు, ముస్లిం నాయకుడు ముస్తఫా పటేల్,పలువురు పాస్టర్లు, ప్రజాప్రతినిధులు, క్రైస్తవ సోదరీ సోదరులు పాల్గొన్నారు.

నారాయణపూర్‌లో సిసిరోడ్డు పనులు

తాండూర్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):- వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం

నారాయణపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం(ఎన్ఆర్ఈజీఎస్) నిధుల ద్వారా చేపట్టిన సిసి రోడ్డు పనులు వేఘవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామానికి చెందిన కోటకొండ అంజిలప్ప ఇంటి నుంచి నాగులకట్ట వరకు రూ 8లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకుడు నర్సిములు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ధీమా వ్యక్తం చేశారు.

మేక వనంపల్లిలో నూతన గృహప్రవేశం హాజరైన మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్

మోమిన్ పెట్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)

మోమిన్ పెట్ మండల పరిధిలోని మేకవనం పల్లి గ్రామంలో సూర్యాపేట మాణిక్ రావు నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ హాజరయ్యారు సోమవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని మేకవనం పల్లి గ్రామంలో సూర్యాపేట మాణిక్ రావు గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా మండలాధ్యక్షులు శంకర్ యాదవ్ సందర్శించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నివసించే ప్రజలు ఇంటి గుణం వాకిలి చెప్తుందని పెద్దలు అంటుంటారు కాబట్టి ఉండటానికి నివాస గృహం అందంగా ఉండాలని గృహం అందంగా ఉన్నప్పుడే ఆ ఇంట్లో సుఖశాంతులతో భార్యా పిల్లలు అందరూ బాగుండాలని వారు కొనియాడారు పేద ప్రజలమైనప్పటికీ ఇల్లును చక్క దిద్దే దిశలో వెళ్లాలని కాంగ్రెస్ హయాంలో వస్తున్న ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని నిరుపేదలు సరిగా కట్టుకొని సుఖ జీవనం గడపాలని ఆయన కోరారు ప్రతి ఇంటికి ఒక కొత్త ఇల్లు మంజూరు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు రావడం సమంజసమే వాటిని ఉపయోగించుకొని నూతన గృహాలు ఏర్పరుచుకోవాలని ఆయన కొనియాడారు ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని ప్రభుత్వం ఇచ్చే నిధులను ఉపయోగించుకొని గృహాలు నేర్పించుకోవాలని ఆయన కోరారు.

సోదర భావంతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి

– ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి

పరిగి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):

పరిగిలోని తుంకల్ గడ్డలో గల స్మర్ణఫెయిత్ చర్చ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలో డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్

టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ సోదరుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవడం వల్ల ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని,పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని,క్రిస్టియన్ సోదరులకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారి అభివృద్ధికి, సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో గల క్రిస్టియన్ చర్చల అభివృద్ధికి తోపాటు ఆస్తుల పరిరక్షణకు తన వంతు కృషి ఉంటుందని క్రిస్టియన్ సోదరులకు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, స్థానిక కౌన్సిలర్ శ్రీనివాస్ పవర్, కౌన్సిలర్లు, అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చక్రం పల్లిలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

మోమిన్ పేట్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)

మోమిన్ పెట్ మండల పరిధిలోని చక్రం పల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఉత్సవాలలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో దేవాలయాలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు దైవచింతనతో పూజలు నిర్వహించడం హిందూ సాంప్రదాయం అని అన్నారు ప్రతి ఒక్కరికి దైవభక్తి దేశభక్తి కలిగి ఉ

ండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు డి వెంకట్ మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ కౌన్సిలర్ అనంతరెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి సీనియర్ నాయకులు గోవిందపూర్ బిచ్చ న్న శ్రీరాములు వెంకటేశం ఎల్లారెడ్డి మహిపాల్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి మల్లేష్ అర్జున్ గౌడ్ దయాకర్ గౌడ్ శ్రీనివాస్ సుభాష్ గౌడ్ మరణ మైనార్టీ నాయకులు ఘాయాజ్ సుభాన్ రెడ్డి పాడిగల అశోక్ నాయక నరసింహ సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్ గ్రామస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

– జిల్లా ఆదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం

కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు)సుదీర్, ఆర్డిఓ వాసు చంద్రలతో కలిసి స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం (114) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ స్పెషల్ అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను పొందుపర్చాలని, ఈసందర్భంగా క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శుల సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు

విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కేలు పంపిణీ

బషీరాబాద్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి

బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూర్ రాజ్ కుమార్ అన్న జన్మదినం పురస్కరించుకొని బీసీ సంఘం బషీరాబాద్ మండల అధ్యక్షుడు నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండలంలోని రెడ్డి గణపుర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు మరియు స్కేలు పంపిణీ

చేయడం జరిగింది. ఈ సందర్భంగా బషీరాబాద్ మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరు రాజకుమార్ అన్న జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం విద్యార్థులకు ప్యాడ్సు పెన్నులు కాపీలు స్కేల్స్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, అన్న ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంలో పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ప్రతిసారి రాజ్ కుమార్ జన్మదిన సందర్భంగా తన వంతు సాకారం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో తలారిపోచప్ప, నాకోటి అశోక్, సాకలి అశోక్, తలారి పర్వతప్ప, కొత్తపేట మహిపాల్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మియాపూర్ కల్వర్ టెంపుల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ కల్వరి టెంపుల్ లో

ఘనంగా వేడుకలు నిర్వహించిన సతీష్ కుమార్. క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ క్రిస్టమస్. యేసు క్రీస్తు పుట్టిన రోజును క్రైస్తవులు పండుగ చేసుకుంటారు. ఏసు క్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైనది. యేసు జన్మించి ఇప్పటికి రెండు వేల సంవత్సరాలు దాటిపోయినా ఆయనను కరుణారస మూర్తిగా, దయామూర్తిగా భావించి నిత్యం ప్రార్థనలు చేస్తున్నారు భక్త జనులు.ఆ కాలంలో అంటే రెండు వేల సంవత్సరాల కిందట రోమా సామ్రాజ్యాన్ని ఆగస్టస్ సీజర్ అనే చక్రవర్తి పరిపాలిస్తున్నాడు. ఆయన తన రాజ్యంలో ఎంత మంది ప్రజలు ఉన్నారో లెక్క వేయించాలనుకున్నాడు.అందుకు వీలుగా ప్రజలందరు ఎవరి స్వగ్రామాలకు వాళ్ళు డిసెంబరు 25 తేదీలోగా వెళ్ళాలని ఆజ్ఞాపించాడు.అప్పుడు ' నజరేతు ' అనే పట్టణంలో మేరీ, జోసఫ్ అనే వాళ్ళు నివసిస్తున్నారు. మేరీకి జోసెఫ్‌తో పెళ్ళికుదిరింది. ఇదిలా ఉండగా ఒక రోజున మేరీకి గాబ్రియేల్ అనే దేవదూత కనబడి 'ఓ మేరీ! నీవు దేవుని వలన అనుగ్రహం పొందావు. నీవు కన్యగానే గర్భవతివి అవుతావు. నీవు ఒక కుమారుని కంటావు. అతనికి 'యేసు' అని పేరు పెట్టు. అతడు దేవుని కుమారుడు' అని చెప్పాడు. యేసు అంటే రక్షకుడు అని అర్థం. మేరీ గర్భవతి అయింది.ఇది తెలిసి జోసెఫ్ ఆమెను పెండ్లాడరాదని, విడిచి పెట్టాలని ఆలోచించసాగాడు. అయితే ఒక రాత్రి కలలో అతనికి దేవదూత కనపడి' మేరీని నీవు విడనాడవద్దు. ఆమె భగవంతుని వరం వలన గర్భవతి అయింది. ఆమెకు పుట్టే కొడుకు దేవుని కుమారుడు. తన్ను నమ్మిన ప్రజలందరిని వాళ్ళ పాపాల నుండి రక్షిస్తాడు.' అని చెప్పాడు. జోసఫ్ న్యాయవంతుడు భక్తుడు. కనుక మేరీని ప్రేమతో ఆదరించాడు.జోసఫ్ స్వగ్రామం బెత్లేహం. అందుచేత వాళ్ళు రాజాజ్ఞను అనుసరించి బెత్లేహేముకు బయలుదేరారు. తీరా వాళ్ళు బెత్లేహేము చేరుకునే సరికి వాళ్ళకక్కడ ఉండటానికి వసతి దొరకలేదు. చివరకు ఒక సత్రపు యజమాని తన పశువుల పాకలో ఉండనిచ్చాడు. అక్కడే మేరీ ఒక శిశువును ప్రసవించింది.ఆ రాత్రి ఆ ఊరికి ప్రక్కనున్న పొలాల్లో కొందరు పశువుల కాపరులు తమ గొర్రెల మందలను కాపలా కాస్తున్నారు. అప్పుడు ఒక దేవదూత ఆకాశం నుంచి వారి ముందుకు దిగి వచ్చాడు. ఆ దూత చుట్టూ ఉన్న వెలుగుకు గొర్రెలకాపరులు భయపడ్డారు. దేవదూత వాళ్ళతో, భయపడకండి. ఇదిగో మీకొక సంతోషకరమైన శుభవార్త. ఇవ్వాళ బెత్లేహేములోని ఒక పశువులపాకలో, లోక రక్షకుడు పుట్టాడు. ఆయనే అందరికీ ప్రభువు. ఒక పసికందు పొత్తిగుడ్డల్లో చుట్టబడి, పశువుల తొట్టిలో పండుకొని ఉంటాడు. ఇదే మీకు ఆనవాలు. అతడే లోకరక్షకుడు అని చెప్పాడు.దేవదూత ఇలా చెబుతుండగా పొలమంతా ఆకాశం నుండి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయింది. వాళ్ళంతా దేవునికి స్తుతి గీతాలు పాడి మాయమైనారు. గొర్రెల కాపరులు హుటాహుటిన వెళ్ళి దేవదూత చెప్పిన పశువుల పాకను చేరుకున్నారు. అక్కడ పశువుల తొట్టిలో పడుకొని ఉన్న శిశువును, మేరీ, జోసెఫ్ లను చూశారు.వారు తాము చూచింది, దేవదూత తమకు చెప్పింది అందరికి తెలియజేశారు. అలా రెండు వేల సంవత్సరాల క్రిందట డిసెంబరు 24వ తేదీ అర్ధరాత్రి యేసు క్రీస్తు జన్మించాడు. అందుచేత ఆ మరునాడు అంటే డిసెంబరు 25వ తేదీ క్రిస్మస్ పండుగను అందరూ ఆనందోత్సాహాల మధ్య వేడుకగా జరుపుకుంటారు. మరి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.

శబ్ద కాలుష్యాన్ని నివారించండి

ఇప్పలపల్లి దత్తాయపల్లి వేముల నర్వ గ్రామస్తుల ఆందోళన

కేశంపేట డిసెంబర్ 23 ప్రజా జ్యోతి

కేశంపేట మండల పరిధిలోని ఇప్పలపల్లి దత్తాయపల్లి వేముల నర్వ గ్రామాల మధ్యలో గల సర్వేనెంబర్ 39లో వేములనర్వ గ్రామ శివారులో గల భూమి లో క్రషర్ బ్లాస్టింగ్ జరుగుతుంది దీంతో. చేయుచున్న శబ్దానికి మరియు దాని నుండి వెలువడే దుర్వాసనకు ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని క్రషర్ బ్లాస్టింగ్ చేసే యజమాన్యానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని స్థానిక ఎమ్మార్వో అజాం అలీ గారికి మరియు స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా ఎమ్మార్వో గారికి స్థానిక సిఐ గారికి వినతి పత్రం అందజేసినట్లు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పిప్పల శ్రీనాథ్ మరియు గ్రామస్తులు రాజేష్ ప్రవీణ్ నరేష్ తోపాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు అని తెలిపారు

సమయపాలన పాటించని కుంట్లూరు ప్రభుత్వ బడిపంతుళ్లు

యధా రాజా తథా ప్రజా అనే చందంగా విద్యార్థులు ప్రభుత్వ బడులపై కొరవడుతున్న విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ

మసకబారుతున్న ప్రభుత్వ బడుల ప్రతిష్ట

అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 23(ప్రజా జ్యోతి)

కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ బడులను అన్ని వసతులతో తీర్చిదిద్దుతామని తెలంగాణ ప్రభుత్వం పదేపదే ప్రకటిస్తున్న అది ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు.విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది సమయం యొక్క విలువను విద్యార్థులకు తెలియజేయవలసిన పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలనను పాటించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులతో ఉదయం పూట నిర్వహించే ప్రేయర్ సమయానికి కనీసం ఐదు నిమిషాల ముందుగా పాఠశాలకు చేరుకోవలసిన సిబ్బంది సమయానికి విధులకు హాజరు కావడం

లేదు.నిత్యం ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులతో ప్రేయర్ ముగించుకొని విద్యార్థులు తరగతి గదుల్లోకి వెళుతున్నారు. ఇంతే కాకుండా ఒకవైపు ప్రేయర్ నిర్వహిస్తుండగా స్కూల్ ఉపాధ్యాయులే లేనప్పుడు మేము వెళ్లకపోతే ఏమవుతుందిలే అనే నిర్లక్ష్యంతో విద్యార్థులు స్కూల్ గేటు బయట రోడ్డుపై గెంతుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఉదయం ప్రేయర్ సమయానికి స్కూలు ఉపాధ్యాయులు హాజరు అవుతున్నారా? సాయంత్రం స్కూల్ ముగిసే సమయం వరకు ఉంటున్నారా? క్లాసుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందుతుందా, మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా అని పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం,ప్రభుత్వ బడుల్లో అన్ని సౌకర్యాలు ఉంటాయని భావించి తమ పిల్లలను

ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే అందుకు భిన్నంగా ఇక్కడ పరిస్థితులు ఉన్నాయని,విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ట మసకబారుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

మాజీ ప్రధాని పీ.వీ. సేవలు చిరస్మరణీయం

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23, (ప్రజాజ్యోతి)
భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహా రావు గొప్ప రాజనీతిజ్ఞుడు, న్యాయవాది, పాత్రికేయుడు, బహుభాషా కోవిదుడు, తొలి తెలుగు ప్రధాని, మన జిల్లా వాసి కావడం, మన తెలుగు జాతికి ఎంతో గర్వకారణమని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం, బ్రాహ్మణ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సంస్థ

కార్యాలయంలో పీవీ నరసింహారావు 20వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో వక్తలు మాట్లాడుతూ పి.వి. నరసింహారావు 1991లో మనదేశ ఆర్థిక సంక్షోభ సమయంలో వివిధ ఉదారవాద సంస్కరణలను ప్రవేశపెట్టి దేశం దివాలా తీయకుండా రక్షించిన మహనీయుడని, ఆయన జీవితం ఎందరికో ఆదర్శనీయమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పామరాజు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది దయాల ఓం ప్రసాద్, ఉద్యమకారులు గోపికృష్ణ, ప్రేమ్ చందర్ రావు, జి సత్యనారాయణ రెడ్డి, సంపత్ కుమార్, సత్యనారాయణ రాజు, గడప కోటేశ్ కుమార్ తదితరులు పాల్గొని పి.వి. కి ఘనంగా నివాళులు అర్పించారు.

మాజీ ప్రధాని పీవీకి ఘన నివాళులు

చొప్పదండి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):
మాజీ ప్రధాని, భారతరత్న పి. వి. నరసింహారావు వర్ధంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్

పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని పంట సాగులో ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ అధిక దిగుబడులు తీస్తున్న పలువురు రైతులను కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలోని సెయింట్ మదర్ థెరిసా పాఠశాలలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్ధం తిరుపతి, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, చిలుక సంజీవ్, చిలుముళ్ళ స్వప్న, గుంటి స్వరూప, గర్షకుర్తి సునీత, ఈర్ల స్వామి, చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, పత్తిపాక నరేష్, పాలూరి ప్రసాద్, గాజంగి రాములు, నల్లాల అఖిల్, బూస భీమయ్య, కనుమల్ల రాజశేఖర్, ఇరుకుల్ల సంతోష్, తోడేటి విద్యాసాగర్, నెల్లి సంతోష్, యామ తిరుపతి, చీకట్ల రాజశేఖర్, బొడిగే తిరుపతి, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ విద్య వైజ్ఞానిక సదస్సులను జయప్రదం చేయండి

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్

చొప్పదండి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):
నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28,29,30 న మూడు రోజుల పాటు నిర్వహించే టిఎస్ యుటిఎఫ్ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు విద్యారంగ అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ పిలుపునిచ్చారు.విద్యా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు,ప్రభుత్వ విద్య బలోపేతంపై

విస్తృతస్థాయి చర్చ లో పలువురు మేధావులు వక్తలు ప్రసంగిస్తారన్నారు.ఇట్టి సదస్సుకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి,విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి,పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఇ వి నరసింహారెడ్డి, పార్లమెంట్ సభ్యులు,శాసనసభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.సదస్సు గోడపత్రికను రాగంపేట కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు.కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎల్లయ్య,భవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడల్లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు....

సుల్తానాబాద్,డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):
గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ టేబుల్ టెన్నిస్,ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, బాక్సింగ్, అథ్లెటిక్స్,క్రీడా పోటీలలో

స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక, ఆరోగ్యానికి దోహదపడతాయని, క్రీడల వలన ఏకాగ్రత పెరుగుతుందని, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ప్రధానమంత్రి పి.వి నరసింహారావు వర్ధంతి వేడుకలు

పి.వి సేవలు చిరస్మరణీయం

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్

జమ్మికుంట,డిసెంబర్23, ప్రజాజ్యోతి :
జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ ఆధ్వర్యంలో దిగవంత నేత

బహుభాషా కోవిదుడు మాజీ ప్రధానమంత్రి పి.వి నరసింహారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశం నుంచి తెలుగువారిగా ఈ దేశానికి సేవలు అందించిన మొట్టమొదటి ప్రధానిగా విశేష సేవలు అందించిన ఘనత పి.వి దని అన్నారు..ముఖ్యమంత్రిగా ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముఖ్యమంత్రి పదవి త్యాగం చేయాల్సి వస్తుందని తెలిసి కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చి, ముఖ్యంగా భూసంస్కరణలతో లక్షలాది మంది పేదలకు భూములు అందేలా కృషి చేసిన గొప్ప చరిత్ర పీవీ అన్నారు..భారతదేశం తీవ్రమైనటువంటి ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో, ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశ చరిత్రలో గొప్పగా ఆర్థిక సంస్కరణలను అమలు చేసి, దేశ ఆర్థిక పరిస్థితుల్ని గాడిలో పెట్టిన గొప్ప చరిత్ర అని నాయకులు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, ఉపాధ్యక్షుడు సాగర్, ప్రధాన కార్యదర్శి బీజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, రాజేందర్, రాజు, జావిద్, అంజి, రాజ్ కుమార్, అస్రఫ్, వంశీ, మహేష్, నభి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు..

దేశానికి వెన్నుముక రైతన్న

పొలం బాట పట్టిన ఆల్ఫోర్స్ విద్యార్థులు

ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

సుల్తానాబాద్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి)
వ్యవసాయదారిత దేశంలో వెన్నుముకగా నిలుస్తున్న దేశ రైతుల

ఆత్మగౌరవాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు తగిన గిట్టుబాటు లేక రైతులు ఎంతో మనోవేదనతో ఉంటున్నారని వారు ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులకు ఏ కష్టం లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనం నిత్యం తినే ధాన్యాన్ని రైతులు ఎలా పండిస్తున్నారని తెలిపేందుకే ఆల్ఫోర్స్ విద్యార్థులను నేరుగా పంట పొలాల వద్దకు తీసుకెళ్లి వారి పడుతున్న కష్టాన్ని ప్రత్యక్షంగా చూపించడం జరిగిందన్నారు. రైతులు చేసే పనితీరును విద్యార్థులతో కలిసి నాట్లు వేయడం ఎరువు చల్లడం వంటివి చేసి విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక పలువురిని కంటతడి పెట్టించింది. అంతకుముందు పొలం వద్ద కేక్ కట్ చేసి మహిళ రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం రైతులు బండ మాధవి, రేణుక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రైస్ మిల్స్ మహిళా కార్మికుల వేతనాలు పెంచాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు.

సుల్తానాబాద్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి)
రైస్ మిల్స్ లో పనిచేస్తున్న మహిళా కార్మికుల వేతనాలు పెంచాలని, సోమవారం సుల్తానాబాద్ రైస్ మిల్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులకు వినతి పత్రం అందజేసిన సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సుల్తానాబాద్ రైస్ మిల్స్ లలో పనిచేస్తున్న మహిళా కార్మికుల వేతన ఒప్పందం జరిగి 3 సంవత్సరాలు గడుస్తోందని, ఈ కాలంలో నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని,పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న వేతనంపై రోజుకు 250 వేతన%శీ% పెంచాలని, భారదాన ఘట్టాలకు ప్రస్తుతం ఉన్న రేటు పై 20 రూపాయలు పెంచాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, సెలవులు, బోనస్ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, మహిళా కార్మికులకు ప్రత్యేక వాష్ రూమ్స్ పని స్థలాల్లో ఏర్పాటు చేయాలని, వాషింగ్ అలవెన్సు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ నాయకత్వానికి అందజేయడం జరిగిందని, ఈ డిమాండ్ నోటీస్ పై త్వరలోనే యూనియన్ నాయకత్వంతో చర్చలు జరిపి ఆమోదయోగ్యమైన ఒప్పందం చేసుకుందామని యజమానులు స్పందించారని అన్నారు. కావున రాబోయే రోజుల్లో సమస్యల పరిష్కారంకోసం జరిగే కృషిలో రైస్ మిల్లు లో పనిచేస్తున్న మహిళా కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, రైస్ మిల్ మహిళ కార్మికుల యూనియన్ అధ్యక్షులు గున్నాల అన్నపూర్ణ

కార్యదర్శి. తోడిచెర్ల స్వరూప. న్యాతరి లక్ష్మి. వెంకటమ్మ. శోభ. రమ. సునీత. ఈశ్వరమ్మ. లచ్చమ్మ. పద్మ. ఐలమ్మ. లత. మంగ తోపాటు పలువురు పాల్గొన్నారు

కోరపల్లి చెరువు కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు

సబ్ స్టేషన్ వద్దు - చెరువే ముద్దు

జమ్మికుంట,డిసెంబరు23,ప్రజాజ్యోతి :
జమ్మికుంట మండలంలోని కొరపల్లి చెరువుని, సబ్ స్టేషన్ నిర్మాణం నుండి కాపాడాలని ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి

పత్రం అందించినట్లు కొరపల్లి నివాసి తాటికంటీ దిలీప్ కుమార్, ప్రజాపతి ప్రకాష్,వంశీ తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరపల్లి నుండి జమ్మికుంట వెళ్తున్న ప్రధాన రహదారిని అనుకుని ఉన్న కోరపల్లి పెద్ద చెరువులో విద్యుత్ అధికారులు ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలో మట్టి పోసి చెరువును ఆక్రమించి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మిస్తున్నారని అన్నారు..ఇదే విషయమై జమ్మికుంట తహశీల్దార్ కి అక్టోబర్ నెలలో వినతి పత్రం అందజేశామని ఫలితం లేక ప్రజావాణి లో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.గత కాలంలో సుమారు 1988 నుండి సంవత్సరంలో 400 ఎకరాల పైగా విస్తీర్ణం కలిగిన కోరపల్లి చెరువు భారీ వర్షాకాలంలో చుట్టుపక్కల ఉన్న జమ్మికుంట చెరువు, సైదాబాద్ చెరువు వర్షపు నీరు అంతా కోరపల్లి గ్రామ చెరువు లో చేరి నీటి ప్రవాహం తట్టుకోలేక చెరువు ఆనకట్ట రెండు వైపులా గండి కొట్టి చెరువు కింద ఉన్న వందలాది ఎకరాల వరి పంట రైతులకు నష్టం జరిగిందని ఆ విపత్తు జరిగిన ఐదు సంవత్సరాల వరకు రైతులు ఎటువంటి పంట వేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని జమ్మికుంట తహశీల్దార్ కి ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు.. వర్షాకాలంలో చుట్టుపక్కల ఉన్న చెరువు నీరు కోరపల్లి చెరువులో చేరినప్పుడు నీటి సామర్థ్యం పెరిగి స్టేషన్ లోకి నీరు చేరి విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అక్రమంగా నిర్మిస్తున్న విద్యుత్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాన్ని ఆపివేయాలని తెలిపారు..

రేషన్ షాపు యధావిధిగా కొనసాగించాలి

10వ వార్డ్ ప్రజల ఆందోళన

చొప్పదండి ,డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): చొప్పదండి పదవ వార్డులో ఉన్న 705 నెంబర్ రేషన్ షాపును యధావిధిగా కొనసాగించాలని ఆ వార్డు ప్రజలు తాసిల్దార్ నవీన్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. రేషన్ షాపును వేరే చోటికి తరలించారని, దీనివల్ల తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. పదో వార్డులో 705 నెంబర్ గల రేషన్ షాపు గత 30 సంవత్సరాల నుండి ఇక్కడే కొనసాగుతున్నదని, ప్రస్తుతం ఇతర చోటికి తరలింపు వల్ల వృద్ధులు, వికలాంగులకు రేషన్ బియ్యం తీసుకోవడం ఇబ్బందికరంగా మారిందన్నారు. గతంలో నిర్వహించిన చోటనే రేషన్ షాపు యధావిధిగా కొనసాగించాలని అభ్యర్థించారు.

నిరుద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటా

గ్రంథాలాయాల బలోపేతానికి కృషి

అల్ఫోర్స్ నీడలో 5 వేల మందికి జీవనోపాధి

ఆదిలాబాద్ జిల్లాలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23, (ప్రజాజ్యోతి)
నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకే పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడా,నేరేడుగొండ మండల కేంద్రంలో ఆయన పర్యటించి పలువురి పట్టబద్ధులను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాతో తనకు విడదీయరాని అనుబంధం అని వెల్లడించారు.పట్టభద్రులే నా బలం.. బలగమని వారి

అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. పార్టీల కతీతంగా పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. సమస్యల పరిష్కారానికై శాసన మండలిలో పట్టభద్రుల గొంతుక గళం వినిపిస్తానన్నారు.ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత స్వపక్షం.ప్రతిపక్షం అనే తేడా లేకుండా నిరంతరం నిరుద్యోగులు, పట్టభద్రులసమస్యల పట్ల పోరాటం చేస్తానని తెలిపారు. భారతదేశాన్ని యువ భార తదేశం అంటారని, అలాంటి యువతకు ప్రభుత్వం ద్వారా ఉపాధి రూపకల్పన కృషిచేస్తానన్నారు. ప్రభుత్వంతో పోరాడి ప్రతి పట్టభద్రుడికి మూడు సంవత్స రాలు నిరుద్యోగ భృతి, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రంథాల యాలను పునరుద్ధరించి ఈ గ్రంథాల యాలుగా రూపకల్ప చేస్తానని. కరీంనగర్లోలో అల్ఫోర్స్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో ఉచిత టెట్ కోచింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.రాబోయే రోజుల్లో అన్ని జిల్లాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల తరఫున ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేసి విద్యా సంస్థల యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు. తను ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొద్ది రోజులుగా సుమారు 42 నియోజ కవర్గాల్లో పర్యటిస్తున్నానని ఎక్కడికి వెళ్లినా మంచి స్పందన ఉందన్నారు. తను గెలిచిన తర్వాత ఏ పార్టీ ఉన్నా ఏ ప్రభుత్వం ఉన్నా సమస్యల పరిష్కా రానికి నిరంతరం చిత్తశుద్ధితో పనిచెస్తానని, పట్టభద్రులు యువత మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిపించాలని నరేందర్ రెడ్డి కోరారు. ఒక విద్యావేత్త రాజకీయ నాయకుడుగా వస్తే రాజకీయ వ్యవస్థలో చాలా మార్పులు వస్తాయని పేర్కొన్నారు.ఆదిలాబాద్ గ్రంథాలయం లో తాగు నీటికి ఇబ్బందులు అవుతుంది అని తన దృష్టికి రావడంతో వెంటనే స్పందించి 35వేల తో సింటెక్ వాటర్ ట్యాంక్ను ఏర్పాటు చేసి దగ్గరుండి ప్లంబర్ తో పైప్ లైన్ కనెక్షన్ లు ఇప్పించడం జరిగిందని,మరో స్టడీ సెంటర్లో 300 చెర్ పాడ్ లు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకోసం 700 విలువగల 400 పుస్తకాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు.కరీంనగర్ టీఎన్జీవో ఫంక్షన్హాల్ లో తన సొంత నిధులతో ఉచిత టెట్ కోచింగ్ అందజేస్తున్నాని 450 మంది కొంచింగ్ తీసుకుంటున్నారని అన్నారు.. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఇంక్రిమెంట్లు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు.
ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని పట్టభద్రులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

టిఎన్జీఓ కార్యాలయంలో క్రిస్మస్ సంబరాలు

జగిత్యాల బ్యూరో డిసెంబర్ 23 ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లా టీఎన్జీవోల సంఘం తరఫున జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. టిఎన్జీఓల భవన్ లో ఉద్యోగులందరి సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ముందస్తు క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు, జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలయజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ నాయకులు మహమూద్, రవి చంద్ర, శ్రీనివాస్ స్వామి, రాజేశం, సుగుణాకర్, మధుకర్, హరిప్రసాద్, నర్సయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, మమత, శ్రావణి, పైని మాత్యు, స్వప్న, లావణ్య, కవిత, ఉద్యోగులు పాల్గొన్నారు..

జగిత్యాల ఆల్ఫోర్స్ కృష్ణానగర్, శివవీధి పాఠశాలలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

జగిత్యాల టౌన్ , డిసెంబర్ 23, ప్రజా జ్యోతి: పండుగల ద్వారా సంతోషం వెలువిరుస్తుందని

మరియు సోదర భావాన్ని పెంపొందించడం జరుగుతుందని మరియు ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమని, సుఖసంతోషాలకు నిలయమని, వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కడు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా మరియు ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల కృష్ణానగర్ ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ మరియు శివవీధి ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో అల్ఫోర్స్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాహకులు తెలిపారు. అంతకుముందు వారు శాంతాక్లాస్ నీ పరిచయం చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
క్రైస్తవులు క్రమం తప్పకుండా వారు ప్రవేశపెట్టినటువంటి బోధనలను పాటించడం చాలా శుభ పరిణామమని తెలియజేస్తూ వారానికి ఒకసారి వారు చేపట్టేటువంటి సామూహిక ప్రార్థనను. లోక సంరక్షణకు చాలా ఉపయోగ పడే విధంగా -ఉంటుందని కొనియాడారు. ఏసుక్రీస్తు జన్మించిన విధానం లోకానికే రక్ష లాంటిదని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు తెలిపినటువంటి ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం మరియు వారు అలపించిన గేయాలు ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, తల్లితండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన

ఇల్లందు, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:
ఇల్లందులో అత్యాధునిక హంగులతో కూడిన నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేశ్ వీ. పాటిల్, డీఎంఐ రవిబాబులు స్థలాన్ని పరిశీలించారు. నూతనంగా నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రహదారి, భద్రత తదితర అంశాలకు అనుగుణంగా

దృష్టిలో ఉంచుకొని స్థల పరిశీలన చేయడం జరిగింది. అధికారులు త్వరితగతిన స్థలాన్ని ఎంపిక చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. చంద్రబాను, ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డా. హర్షవర్ధన్, డా. మాధురి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు అంకెపాక నవీన్, ఆజామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో పయనించాలి

ఇల్లందు, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:
ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో పయనించాలని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. వై. చిన్నప్పయ్య కోరారు. సోమవారం ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. వై. చిన్నప్పయ్య క్రిస్మస్ కేక్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతిని అందించిన ఏసుక్రీస్తు జీవితంలో అనేక కష్టాలు, నష్టాలు, అవమానాలను భరించి మరణించిన తర్వాత ప్రపంచమంతా

ఏసుక్రీస్తును భగవంతుని కుమారునిగా నేడు ప్రపంచ వ్యాప్తంగా విశ్వసిస్తుందని అనడానికి కారణం అతడు చూపించిన కారున్యం, శాంతి, ప్రేమ ప్రధాన అంశాలని, ప్రతి మనిషి జీవితానికి జోడించుకునప్పుడు శాంతి, సౌరభం వెల్లివిరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పి. ప్రభాకర్ రావు, డా. బి. శ్రీదేవి, పి. కృష్ణవేణి, డా. బి. నాగేశ్వర్ రావు, పి. వెంకటేశ్వర్లు, డా. రాకేష్ శ్రీరామ, టి. రాజు, బి. సరిత, టీ. సురేంద్ర కుమార్, ఎస్. ఈశ్వర్, డి. వెంకటేశ్వర్లు,టీ. శ్రీకాంత్, పి. లక్ష్మణ్ రావు వై. సుజాత, ఎస్. కె. ఇమామ్, ఎస్.కె. రియాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

–కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

ఇల్లందు, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:
సెమీ క్రిస్మస్ వేడుకలను పట్టణంలోని 24 ఏరియా సింగరేణి కమ్యూనిటీ హాల్ నందు

సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగా ఈసారి సైతం అధికారికంగా ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై క్రీస్తు గొప్పతనం క్రిస్మస్ వేడుకలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. దేశంలోనే అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతనిత్యయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, డిఎస్పి ఎన్. చంద్రభాను, సిఐ బత్తుల. సత్యనారాయణ, పాస్టర్లు దేవిడ్ రాజేశ్వరరావు, యేసు రత్నం, క్రైస్తవులు పాల్గొన్నారు.

సేవాలాల్ బంజారా సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నిక

లక్ష్మీదేవిపల్లి డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):– సేవాలాల్ బంజారా సంఘం 10వ వార్షికోత్సవ మహాసభ సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాదులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కమిటీని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ చేతుల మీదుగా భద్రాద్రి కొత్తగూడెం నూతన జిల్లా కమిటీని రాష్ట్ర మహాసభలో ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా సునావత్ రాంబాబు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ నందిని బాయ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ శీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య కుమార్ నాయక్, జిల్లా కార్యదర్శిగా బోడ మంగ్యా నాయక్, జిల్లా సహాయక కార్యదర్శి గూగుల్ శీను నాయక్ లను రాష్ట్ర మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షుడు సునావత్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో జిల్లా అధ్యక్షుడు బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ రాష్ట్ర కమిటీ నాయకులు కు ధన్యవాదాలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తానని భద్రాద్రి జిల్లాలో సేవాలాల్ బంజారా సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవిలాల్ నాయక్, పాలంచ మండల అధ్యక్షుడు బట్టు అశోక్ కుమార్ నాయక్ , టేకులపల్లి మండల అధ్యక్షుడు నాగరాజు నాయక్, బోడ గణేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, పండు నాయక్, సురేష్ నాయక్, రాము నాయక్ బావు సింగ్ నాయక్, రవి నాయక్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి

– సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
– సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) : సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశించారు.

– గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు..

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సైనిక్ పూరి రామాంజనేయ నగర్ కాలనీ వాసులు తమ కాలనీ నందుగల పల్లె ప్రకృతి వనం ఎదురుగా వున్న మూడు ప్లాట్లు గత 20 సంవత్సరాలుగా ఖాళీగా ఉండటం వలన అవి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారినవి అని, సదురు ప్లాటు యజమానులు గత 16 సంవత్సరాలుగా పట్టించుకకోకపోవడం వలన ఆ యొక్క ప్లాట్లు అడవిని తలపించుచున్నాయని, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి ఈ సెక్షన్స్ సూపర్డెంట్ కు ఎండార్స్ చేశారు. అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామానికి చెందిన బేతంపూడి పూర్ణ %ఎ/శీ% చలమయ్య గత 25 సంవత్సరాలుగా ఆశ వర్కర్ గా

విధులు నిర్వహిస్తూ %వీూఎఔ(ఖీ%) కోర్సును పూర్తి చేసి ఉన్నానని భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు అప్రెంటిస్ పూర్తి చేయుటకు అవకాశం కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి జిల్లా వైద్య శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం బద్దుతండ గ్రామపంచాయతీకి చెందిన కత్తుల సురేష్ %ం/శీ% ఎర్రయ్య బద్దు తండా, కుంటల్ల రెండు గ్రామ పంచాయతీ నందు ఒకే రేషన్ షాపు 667 రేషన్ కార్డుతో నడుస్తున్నదని అత్యధికంగా బద్దతండ గ్రామపంచాయతీలో ఎక్కువ రేషన్ కార్డ్స్ ఉన్నాయని గత 14 15 సంవత్సరాల నుండి ఐదు కిలోమీటర్ల దూరం కుంటల వెళ్లి రేషన్ బియ్యం తీసుకొస్తున్నామని మా బద్దతండ గ్రామపంచాయతీ ప్రజల కష్టాలు చూసి ఆదివాసీ నిరుద్యోగమైన నాకు కొత్త రేషన్ షాప్ మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం పౌరసరఫరాల శాఖకు ఎండా చేశారు.చుంచుపల్లి మండలం త్రీ ఇంక్లైన్ గ్రామానికి చెందిన ధనలక్ష్మి డిగ్రీ వరకు చదువుకున్నానని కుటుంబ సమస్యలు చాలా ఎక్కువగా ఉన్నాయని నా ఆరోగ్య పరిస్థితి కూడా బాగోలేదని రామవరం మాత శిశు కేంద్రంలో ఏదైనా రాసే పని కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్ మూడవ వార్డులో నివాసం ఉంటున్న పేటేటి వెంకటేశ్వరరావు %ం/శీ% సర్వేశ్వరరావు (లేటు) 34 సంవత్సరాల క్రిందట సర్వే నెంబర్ 37/అ, 38/ఆ మింజు మీలే 469 చదరపు గజముల నివాస స్థలాన్ని కొనుగోలు చేసి స్వీయ అనుభవంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని గృహాన్ని నిర్మించుకొని ఉంటున్నానని, ఇంటి ప్రక్కన 5-11-59 లో నివాసం ఉంటున్న సదరు వ్యక్తి నా ఇంటి స్థలంలో తన యొక్క స్థలం ఉందని, నన్ను ప్రతిరోజు మానసికంగా ద్వేషిస్తూ, వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని కావున రిజిస్ట్రేషన్ దస్తావేజులు పరిశీలించి న్యాయం చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) : జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీఎస-ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం

ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ -ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలుంటే త్వరితగతిన అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్ -ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు, డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35 శాతం మరియు 45శాతం సబ్సిడీ పొందవచ్చు అన్నారు. అలాగే టీఎస్ ఐ-పాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్, మేజ్ పరిశ్రమలు, కులవృత్తులకు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమంలో జిల్లా లో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగంతో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా కర్మగారంలో ఫ్లై యాష్ ను ఉపయోగంతో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వి, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారి రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని రోజులని చదువుకోకుండా హాస్టల్లో ఉండాలి

చంద్రుగొండ, డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):
రోజులు గడుస్తున్నా కేజీబీవీ టీచర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో తమకు పాఠాలు చెప్పేవారు లేక చదువుల్లో

వెనుకబడుతున్నామని తెలుపుతూ కస్తూర్బా గాంధీ బాలికలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. 15 రోజుల నుంచి ఉపాధ్యాయులు కళాశాలకు పాఠశాలకు రాకపోవడంతో చదువుల్లో వెనుకబడి రాబోయే పరీక్షల్లో ఫెయిలవుతావేమోనని ఆందోళన చెందుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా 10 ఇంటర్ చదువుతున్న విద్యార్థులు పరీక్షల సమయం దగ్గర పడుతుందని తాము ఆందోళనకు గురవుతున్నామని వెంటనే టీచర్ల సమస్యలు పరిష్కరించి తమకు బోధన చేసేలాగా చర్యలు చేపట్టాలని కోరారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి
ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి
ఓటర్ సవరణ జాబితా 2025 పై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి అన్నారు. సమయంలో స్పష్టమైన సమాచారం, కారణాలు ఉండాలని, ఓటర్ జాబితా సవరణ 2025 పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని

సోమవారం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయాదేవి, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపడుతున్న చర్యలను అదనపు కలెక్టర్లు, అధికారులు వివరించారు.ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి మాట్లాడుతూ,ఓటర్ జాబితాలో నూతనంగా నమోదవుతున్న వారి వివరాలను ర్యాండంగా చెక్ చేయాలని సూచించారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన ప్రతి అభ్యంతరం, క్లెయిమ్ ను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఓటర్ జాబితా నుంచి ఓటు తీసే అన్నారు.
అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ,లి జిల్లాలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సందర్భంగా ఫారం 6, 6ఏ, 7, 8 దరఖాస్తులు 21 వేల 274 రాగా, ఇప్పటివరకు 18 వేల 192 దరఖాస్తులు పరిష్కరించామని, 2 వేల 977దరఖాస్తులు తిరస్కరించగా, 105 పెండింగ్ లో ఉన్నాయని, నవంబర్ నెలలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ రోజులలో జిల్లాలో మొత్తం 1181 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది

టేకులపల్లి, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి :
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.సోమవారం టేకులపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయం ఆవరణ నందు ఇందిరమ్మ మోడల్ ఇంటికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ,భద్రాద్రి జిల్లా

కలెక్టర్ జితేష్ వి పటేల్ భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగ భవాని ఎంపీడీవో రవీందర్ రావు, ఎంపీఓ గణేష్ గాంధీ, హౌసింగ్ డి ఇ వెంకటేశ్వర్లు, ఏఈ డేవిడ్,సిఐ తా టిపాముల సురేష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ గారు,మాజీ ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు భూక్యా దేవనాయక్,విద్యుత్ శాఖ ఏ ఈ దేవా,భుజ్జి కన్నయ,శివాజీ,బానోత్ హరి, బోసు, హరీశ్,భూక్యా తులసీ రాం, పుణ్యా, వెంకటేష్, ఐ వై సి మండల ప్రెసిడెంట్ మూడు పవన్,మండల నాయకులు ఈది గణేష్, పొశాలు,రెడ్యా నాయక్,బండ్ల రజినీ,ఇస్లాపత్ గణేష్,సంజయ్, బండ్ల శ్రీను,శంకర్,రవి,సర్దార్, సుదీప్ గణేష్,వెంకట్, రమేష్,హనుమంతు, భాస్కర్,రాందాస్,కాలే ప్రసాద్,సుధాకర్,బొడ్డు అశోక్,ఉదయ్, బద్రు, రామకృష్ణ,ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పివి నరసింహారావు వర్ధంతి వేడుకలు

సత్తుపల్లి డిసెంబర్23 ప్రజా జ్యోతి.
మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలను,పట్టణంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, అద్భుతమైన సేవలందించారని,ఎక్కడ ఏమీ ఆశించకుండా నిస్వార్థంగా,ప్రజలకు సేవ చేశారని, ఆయన సేవలు చరిత్రలో నిలిచిపోయేలా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ పట్టణం అధ్యక్షుడు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,దొడ్డ శ్రీనివాసరావు, నాగులమీరా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,రఫీ,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,గంధ్ర విజయసారథి రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి, పల్లె రామకృష్ణ నాయకులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో త్రివేణి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు పాఠశాలను

రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగు కాగితాలతో నక్షత్రాలతో అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి పాఠశాలలో అన్ని రకాల పండుగలు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తద్వారా సోదర భావం పెరుగుతూ ఉంటుంది అని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భగవంతుని నమ్ముట అన్నిటినీ సాధ్యం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రిస్మస్ తాత, ఏంజిల్స్ వేషధారణ లో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి ఆటలు పాటలు నాటికల రూపంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ పండుగలు అంటే ఉత్సవాలు కాదని అందులో ఉండే సారాన్ని తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా త్రివేణి సంస్థ లో పని చేస్తున్న అయాలు మరియు సెక్యూర్టీ సిబ్బంది అందరికీ బట్టలు, గిఫ్ట్ ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ గారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న

ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాగమయికి శుభాకాంక్షలు తెలిపిన అడపా అనిల్..

తల్లాడ, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్):
సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి శుభాకాంక్షలు తెలిపారు.

హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. తొలుత పుష్పగుచ్చం అందించి ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అక్బర్, శ్రీకాంత్, కట్టా రమేష్, ఉన్నారు.

తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

-ఐదు లక్షల లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసిబి అధికారులు

తాండూర్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి లంచం తీసుకుంటుండగా

ఇద్దరు అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న దానయ్య, సీనియర్ అసిస్టెంట్ గా కరణం మాణిక్ రావ్ లు రైతుల నుంచి రూ 5లక్షల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.
23 డిసెంబర్ 2024న తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో పరిపాలనా అధికారి (ఏఓ) వై.దానయ్య 1, మాణిక్ రావు, సీనియర్ 2 లు రైతుల నుండి ఐదు లక్షల లంచం డిమాండ్ చేసినట్లు తెలిసింది. వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని దూద్యాల మండలం, కేంద్రంలోని సర్వేనెంబర్ 369లో ఎల్ఎఫ్ రోడ్"గా వర్గీకరించబడిన ఏసీ 6 ఎకరాల 26 గుంటల పట్టా భూమికీ సంబంధించిన వ్యవహారంలో లంచం తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తుంది.

పీవీకి ప్రముఖుల నివాళి

మొదటిపేజీ తరువాయి..

చెప్పనవసరం లేదన్నారు. దేశంలో విద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు పీవీ అద్భుతమైన ప్రణాళికలు రూపొందించారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో పోటీ పడే విధంగా పీవీ కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న అనేక నిర్ణయాలను పీవీ అమలు చేశారని అన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులు పీవీ చూపించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం మాట్లాడుతూదేవానికి దిశాదశ చూపిన నేతని అన్నారు. ఆయన సంస్కరణలు ఎప్పటికీ మరువలేనివన్నారు. భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు. భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెరక్లెస్ రోడ్‌లోని పీవీ ఘాట్ వద్ద భట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పీవీ నరసింహారావు అనేక నిధులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇక, పీపీ భూ సంస్కరణల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. దేశంలో విద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు పీవీ అద్భుతమైన ప్రణాళికలు రూపొందించారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో పోటీ పడే విధంగా పీవీ కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న అనేక నిర్ణయాలను పీవీ అమలు చేశారని అన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులు పీవీ చూపించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని చెప్పారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు గారిని బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని వెల్లడించారు.

రేవతి కుటుంబానికి మైత్రీ మూవీ మేకర్స్ బాసట

మొదటిపేజీ తరువాయి..

బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేవతి భర్తను పరామర్శించి చెక్కును అందించారు. 'తొక్కిసలాట ఘటనలో రేవతి చనిపోవడం చాలా బాధాకరం. వారి కుటుంబానికి తీరనిలోటు. ప్రస్తుతం బాబు శ్రీతేజ్ కోలుకుంటున్నాడు. బాధిత కుటుంబానికి మా వంతు సాయం చేయడానికి ఇక్కడకు వచ్చాం. వారి కుటుంబానికి ఎప్పటికీ అండగా నిలబడతాం' అని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్‌లు తెలిపారు.

బచ్ పన్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

- విభిన్న కాన్సెప్ట్ లతో విద్యార్థుల గణిత ప్రదర్శన
- విద్యార్థులను అభినందించిన డిఇఓ రేణుకా దేవి

వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):
బచ్ పన్ పాఠశాలలొ జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస

రామానుజన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బచ్ పన్ పాఠశాలలో విద్యార్థులతో గణిత బోధన పై సులువైన మార్గాలు సూచించే విభిన్న కాన్సెప్ట్ లతో ప్రదర్శన నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి విద్యార్థుల ప్రదర్శనను సందర్శించి అభినందించారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎక్కడ ఏ పరిశోధనలకైనా గణితమే ప్రాతినిధ్యం వహిస్తుందని అన్నారు. పాఠశాల డైరెక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప మేధావులలో శ్రీనివాస రామానుజన్ గణిత విశ్లేషణ అజరామరమైనదని అన్నారు. సంఖ్యాశాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ

భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడని తెలిపారు. అంత గొప్ప మేధావి అయినా రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. విద్యార్థులంతా ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. గణితానికి సంబంధించిన అంశాలలో విద్యార్థుల ప్రదర్శన చాలా బాగుందని అన్నారు. జామెట్రీ పార్క్, ఫ్రాక్షన్, మ్యాజిక్ బోర్డ్, మెమొరీ గేమ్స్, మ్యాప్ స్టాల్, ఎల్ సి ఎం, 9 టేబుల్ విత్ ఫింగర్స్, ప్రైమ్ నంబర్ గేమ్ వంటి విభిన్న కాన్సెప్ట్లతో విద్యార్థులు నిర్వహించిన గణిత ప్రదర్శన ఆకట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతా ప్రశాంతి, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలకు ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..

చర్చి నిర్మాణాన్ని ఇంగ్లాండ్‌కు చెందిన రెవరెండ్ చార్లెస్ వాకర్ ఫాస్నెట్ 1914లో ప్రారంభించారని, 1924 డిసెంబర్ 25న పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి మనువడు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 1914లో మెదక్ ప్రాంతంలో తీవ్ర కరువు ఉండేది. ప్రజలు ఆకలితో అలమటించేవారు. చార్లెస్ వాకర్ ఫాస్నెట్ కరువుతో అల్లాడుతన్న ప్రజలను చూసి చలించారు. ఉచితంగా కాకుండా ప్రజలకు పని చూపి, వారి ఆకలి తీర్చాలని సంకల్పించారు. అలా వారిచేత ఏసుక్రీస్తు మందిరం నిర్మిస్తూ, వారి ఆకలిని తీర్చారు. చారిత్రాకమైన ఈ చర్చి మెదక్ జిల్లాలో ఉండటం మనకే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణం. కేసీఆర్ ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయింది. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ గారు ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసు. క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించి, ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ ను అధికారికంగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్. క్రిస్మస్ డే మరుసటి రోజు జరుపుకునే బాక్సింగ్ డేను సెలవుగా ప్రకటించారు. అంటే డిసెంబర్ 25తో పాటు 26న కూడా ఘనంగా పండుగ జరుపుకునేలా రెండు రోజులు సెలువు ఇచ్చారు. ప్రతి క్రిస్మస్ పండుగ నాడు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారు. కేసీఆర్.. ఒక్క మతమని కాదు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు ఇలా అన్ని మతాలను సమానంగా గౌరవించి, వారు సంతోషంగా జీవించేలా చూశారు. అన్ని వర్గాలు బాగున్నాయి కాబట్టే హైదరాబాద్, తెలంగాణ భిన్నత్వంలో ఏకత్వం అనడానికి నిదర్శనంగా నిలుస్తున్నది. ఇది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. శాంతి, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళి ఆచరణీయం. ప్రజలందరికి సుఖ శాంతుల కలగాలని ఆ యేసును ప్రార్థిస్తున్నాను. మరొక్కసారి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు శుభాంక్షలు తెలుపుతున్నాను.' అని హరీశ్ రావు అన్నారు.

"మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ ఎలా క్రాక్ చేయాలి" పై సెమినార్.

హైదరాబాద్(ప్రజాజ్యోతి):
హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (IIMC) లో "మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ ఎలా క్రాక్ చేయాలి: UPSC మాస్టర్ క్లాస్" అనే సెమినార్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని VINGS మీడియా, G5 మీడియా గ్రూప్,

మరియు 21st సెంచరీ IAS అకాడమీ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. 21st సెంచరీ IAS అకాడమీ ఛైర్మన్ పీ. కృష్ణ ప్రదీప్ విద్యార్థులతో మాట్లాడుతూ, సివిల్ సర్వీసెస్‌లో ఎంపిక కావడం ద్వారా సమాజ సేవకు న్యాయబద్ధమైన అధికారం లభిస్తుందని చెప్పారు. తన ప్రసంగంలో ఆయన 2017 సివిల్ సర్వీసెస్ టాపర్ మరియు ప్రస్తుత హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిగారు పరిష్కరించిన ఒక ఉదాహరణను ప్రస్తావించారు. ఒక వృద్ధ దంపతులు తమ పిల్లల వల్ల ఇల్లు కోల్పోయినప్పుడు, 2007 చట్టం కింద కలెక్టర్ దురిశెట్టి చొరవ చూపి, వారికి తిరిగి న్యాయం అందించడంతోపాటు, వారి ఆస్తిని తిరిగి పొందేలా చేశారు. ఈ ఉదాహరణ సివిల్ సర్వీసెస్‌లో ఉన్న అధికారంకు నిదర్శనమని ఆయన తెలిపారు. డా. భవాని శంకర్, అకాడమీ చీఫ్ మెంటార్, మాట్లాడుతూ , పరీక్ష పాసయ్యే దానికి క్రమశిక్షణ చాలా అవసరమని , దానిపై విద్యార్థులు దృష్టి సారించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో 21st సెంచరీ అకాడమీ నిపుణులు రూపొందించిన ప్రత్యేక పుస్తకాలను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె. రఘువీర్ గారు అధ్యక్షత వహించి విద్యార్థులకు విలువైన సలహాలు అందించారు. వైస్ ప్రిన్సిపాళ్లు డా. డి. తిరుమల రావు మరియు డా. జి. సంతోషి, అలాగే G5 మీడియా డైరెక్టర్లు గిరి ప్రకాష్, గణేష్ గార్లు పాల్గొన్నారు.

పట్నం నరేందర్‌రెడ్డికి ఊరట

మొదటిపేజీ తరువాయి..

ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని హైకోర్టు ఆదేశించింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బోంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు

చేశారు. కాగా, ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాగా, నవంబర్ 11న కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో అల్లర్లు జరిగిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు సేకరించేందుకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై దాడి చేశారంటూ 24 మంది రైతులను పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లకు కుట్ర చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్, సురేశ్ అనే మరో వ్యక్తిని సైతం అరెస్టు చేశారు. రైతులు, ఎమ్మెల్యేను చర్లపల్లి, సంగారెడ్డి జైళ్లకు తరలించారు. దీనిపై తెలంగాణ హైకోర్టును మాజీ ఎమ్మెల్యే ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం 24 మంది రైతులతోపాటు పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది.

భారీగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల " పేర్లు గల్లంతు

- "ధరణి" తరహాలోనే ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లో కూడా భారీ "లొసుగులు"
- ఊరూరా వెల్లువెత్తుతున్న విమర్శలు
- ఇక్కడ దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు మరో మండలంలో ప్రత్యక్షం
- ఏం చేయాలో తెలియక లబోదిబోమంటున్న దరఖాస్తుదారులు
- చేసిన తప్పులను కప్పిపుచ్చుకుంటున్న అధికారులు
- ప్రజావాణిలో బాధితుల ఫిర్యాదు

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22,(ప్రజాజ్యోతి)
సరిగ్గా ఏడాది క్రితం ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరిస్తున్న కార్యక్రమం ఒకవైపు ముమ్మరంగా కొనసాగుతుండగా మరోవైపు వందలాది మంది తమ పేర్లు జాబితాలో కనపడకపోవడంతో అవి గల్లంతయినట్టు తెలుసుకొని లబోదిబోమంటున్న ఆశావాహుల సంఖ్య అన్ని గ్రామాలలో కనిపిస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 2024 జనవరి నెలలో ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలనలో అనేక స్కీములతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలు లక్షల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్న విషయం విధితమే. ప్రభుత్వం ఎప్పుడు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తుందో అని గత కొన్ని నెలలుగా దరఖాస్తుదారులు వేయికళ్లతో ఎదురుచూస్తున్న తరుణంలో ఎట్టకేలకు ఈ డిసెంబర్ లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సంబంధించిన ప్రక్రియకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఏ గ్రామంలో చూసినా ఈ స్కీంకు సంబంధించిన చర్చ తాజా అంశంగా తయారయింది. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను కొన్ని నెలలపాటు సంబంధిత మండల కార్యాలయాలలో కంప్యూటరీకరణ చేయడం జరిగింది. ఇక్కడే అసలు సమస్య తలెత్తిన విషయం తాజాగా జరుగుతున్న ఇంటింటి సర్వే సందర్భంగా బహిర్గతం అవుతుండడంతో దరఖాస్తుదారుల పరిస్థితి అయోమయంగా తయారైనట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దరఖాస్తుదారుల పేర్లను, వారి కుటుంబ వివరాలను ఇంటి నెంబర్ తో సహా నివాస ప్రాంతాన్ని కంప్యూటరీకరించే క్రమంలో పెద్ద ఎత్తున తప్పులు దొర్లినట్లు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయి. సర్వే సందర్భంగా తమ ఇంటికి అధికారులు ఎప్పుడు వస్తారో అని నిరుపేదలు ఎదురుచూస్తున్న క్రమంలో జాబితాలో మీ పేరు లేదని సంబంధిత సర్వే బృందం తాపీగా ఈ చేదు కబురును స్పష్టం చేస్తుండడంతో ఆశావాహులు ఒక్కసారిగా షాక్ కు గురవుతున్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి గతంలో ఎన్నడూ లేని విధంగా కఠినమైన నిబంధనలు విధించడం... ఇందుకోసం రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా ఒక " యాప్ "ను రూపొందించిన కారణంగా తప్పులను సరిచేసే అధికారం తమ చేతులలో లేదని సర్వే అధికారులతో పాటు... ఎంపీడీవోలు,ఎమ్మార్వోలు, చివరకు ఆర్డీవోలు సైతం చేతులెత్తేస్తుండడంతో నిరుపేద దరఖాస్తుదారులకు ఇక ఏం చేయాలో తెలియక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, పైరవి కారుల చుట్టూ తిరుగుతున్నారు. సోమవారం

కరీంనగర్ కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అనేకమంది బాధితులు ఇదే విషయమై లిఖితపూర్వకంగా మొరపెట్టుకున్నట్లు సమాచారం. కాగా హుజురాబాద్ పట్టణానికి చెందిన తిరునగిరి రమ్య ఇందిరమ్మ ఇళ్ల విషయంలో జరిగిన పేర్ల గల్లంతుపై సోమవారం కరీంనగర్ కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి సందర్భంగా అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. తాను హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన దానినని హుజురాబాద్ 23వ వార్డులో తాను ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా తన పేరు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో వచ్చిందని తెలుసుకొని షాక్ కు గురయ్యానని తన పేరును జమ్మికుంట నుండి హుజరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోకి బదిలీ చేయాలని కోరగా ఆ అధికారం తమకు లేదని సంబంధిత అధికారులు పేర్కొనడంతో ఈరోజు ప్రజావాణిలో న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు పెట్టానని తిరునగిరి రమ్య విలేకరులకు తెలిపారు. హుజూరాబాద్ దరఖాస్తులను కంప్యూటరీకరించే క్రమంలో అనేక తప్పులు దొర్లడంతో ఒక ప్రాంతం వారి పేర్లు మరో మండలంలో ప్రత్యక్షమవడం... ఆ మండలం వారి పేర్లు మరో మండల అధికారుల జాబితాలో ఉండటం వంటి పొరపాట్లను గ్రహించిన అధికారులు ఇప్పటికిప్పుడు తాము ఏమి చేయలేమని చేతులెత్తేస్తున్నట్లు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో సర్వే చేస్తున్న సుమలత అనే సర్వేయర్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని ఒక ఏరియాలో కొంతమంది దరఖాస్తుదారుల వివరాలను సేకరించే బాధ్యతను తనకు అప్పగించగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన బొబ్బటి అనిత, పెద్దపల్లి రమ అనే ఇద్దరి మహిళల పేర్లు తన జాబితాలో ప్రత్యక్షమయ్యాయని... వాస్తవంగా వీరు ఇరువురు కూడా కరీంనగర్ కు చెందిన వారని.వీరిద్దరు కరీంనగర్‌లోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ జమ్మికుంట మున్సిపాలిటీకి ఈ పేర్లు ఎలా బదిలీ అయ్యాయో తనకు తెలియదని... అదేవిధంగా హుజూరాబాద్ పట్టణానికి చెందిన తిరునగిరి రమ్య, పడాల జ్యోతి అనే ఇద్దరు గృహిణులు హుజురాబాద్ విద్యానగర్ కాలనీలో దరఖాస్తు చేసుకోగా అక్కడి మున్సిపాలిటీ పరిధిలో గల ఏ జాబితాలో కూడా వీరు పేర్లు లేవని.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోకి వీరు పేర్లు ఎలా బధిలి అయ్యాయో తనకు అర్థం కావడం లేదని సర్వే అధికారిని సుమలత విలేకరులకు తెలిపారు. అలాగే హుజురాబాద్ మండలం పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పద్మ అనే నిరుపేద మహిళ ఇందిరమ్మ ఇళ్ల కోసం హుజరాబాద్ మండలంలో దరఖాస్తు చేసుకోగా ఆమె పేరు కరీంనగర్ జిల్లా కేంద్ర అధికారుల జాబితాలో ప్రత్యక్షమైందని హుజురాబాద్ విద్యానగర్ కాలనీలో సర్వే నిర్వహిస్తున్న శ్రావణ్ అనే ఉద్యోగి తెలిపారు. ఈ నిరుపేద మహిళకు భర్త లేడని. ఉండడానికి ఇల్లు కూడా లేదని గ్రామస్థులు పేర్కొన్నారు. అదే విదంగా హుజురాబాద్ పట్టణంలో ఒక వార్డులో దరఖాస్తు చేసుకుంటే మరో వార్డు జాబితాలో తమ పేర్లు ప్రత్యక్షమైనట్లు అనేకమంది ఆరోపిస్తుండగా ఇలా జరిగిన విషయం నిజమేనని సర్వేయర్ శ్రవణ్ తెలిపారు. ప్రభుత్వం డిసెంబర్ 31వ తేదీలోగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధించిన సర్వే పూర్తి చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే. ఇందుకు సంబంధించిన గడువు వారం కూడా లేకపోవడంతో తమ పేర్లు వేరే మండలంలో ప్రత్యక్షమైన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోయి సరి చేయవలసిందిగా కోరుతున్నప్పటికీ ఆ అధికారం తమకు లేదని... ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్ రూపొందించిన ప్రభుత్వమే అంతిమంగా ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇదంతా ఎప్పుడు జరగాలి. గడువేమో వారం కూడా లేదని.అధికారులు తప్పులు చేసి నిరుపేదలను బలి చేయడం ఎంతవరకు సమంజసమని గ్రామీణ నిరుపేదలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ విషయాలను రాద్ధాంతం చేయవద్దని రెండవ జాబితాలో మీ పేర్లు వస్తాయని అధికారులు తమ తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నంలో భాగంగా దరఖాస్తుదారులను చల్లబరిచే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి అనే చట్టం వల్ల రాష్ట్రవ్యాప్తంగా చిన్న,సన్న,మధ్యతరగతి రైతు కుటుంబాలు తీవ్రస్థాయిలో నష్టపోయాయని పదేపదే ఎన్నికల సమయంలో ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ ముందుగా ప్రకటించిన విధంగానే భూభారతి అనే కొత్త చట్టాన్ని మొన్నటికి మొన్న తీసుకొచ్చిన విషయం విధితమే. ధరణి తరహా లోనే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా పెద్ద ఎత్తున దరఖాస్తుదారులకు రాష్ట్రవ్యాప్తంగా అన్యాయం జరిగినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం సర్వే గడువును పొడిగించి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని ఎక్కడైతే నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారో వారి పేర్లు వేరే మండలాల్లో ప్రత్యక్షమైనట్లయితే అలాంటి వారి బాధితుల పేర్లను తిరిగి వారి వారి సొంత మండలాల్లో చేర్చే విధంగా ప్రభుత్వం "యాప్" లో సవరణలు తీసుకురావాలని బాధితులు కోరుతున్నారు. ఈ సమస్య జటిలం కాకముందే ప్రభుత్వం స్పందించాలని లేకపోయినట్లయితే ప్రతిపక్షాలకు ఇది ఒక ఆయుధంగా తయారవుతుందని,అలాగే బాధితులు ధర్నాలు, రాస్తారోకోలు చేసే పరిస్థితి ఉత్పన్నమవుతుందని సిఐటియు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముకుంద రెడ్డి హెచ్చరించారు.ఆసక్తికరమైన విషయం ఎమిటంటే ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన దరఖాస్తుదారుల పేర్లు వేరే మండలాల జాబితాలలో ప్రత్యక్షమైన విషయం తెలుసుకున్న గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అధికారులు ఇలా ఎందుకు జరిగిందో తమకు అర్థం కావడం లేదని ఈ తప్పులను ఎలా సరిదిద్దాలో అనే విషయం కూడా తమకు తెలియడం లేదని రాష్ట్రస్థాయి అధికారులను సంప్రదించిన మీదటే తగిన సమాధానం చెబుతామని సోమవారం కరీంనగర్ కలక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా హౌసింగ్ అధికారులు బాధితులతో పేర్కొనడం ఆశ్చర్యపరుస్తోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967